ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 02 సంచిక -203 | పేజీలు - 8 | వెల - 03/- | శనివారం 1 నవంబర్ 2025


# సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే

**నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు, వేగం పెంచాలి**

**నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి**

**రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు వెంటనే న్యాయం**

**-సిఆర్‌డిఏపై సమీక్షలో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**



అమరావతి,**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దిష్ట సమయంలోగా భవనాల పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నారు. పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు ఇబ్బందులు రాకూడదని తెలిపారు. ఇంకా 2,471 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల వల్ల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజధానిలో గార్డెనింగ్, బ్యూటిఫికేషన్‌లో రాజీ పడొద్దన్నారు. ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని సూచించారు.మిగతాది 2లో...

# దేశ ఐక్యత, సమగ్రతను కాపాడతా





**ఐక్యతా ప్రతిజ్ఞ చేసిన ప్రధాని మోదీ**

**సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం**

**గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద పటేల్‌కు ప్రధాని మోదీ నివాళి**

**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీమిగతాది 2లో...

# మొంథా తుపాన్‌తో

## రూ.5,244 కోట్ల మేర నష్టం

**కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నివేదిక**



అమరావతి,**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).**ఏపీలో 'మొంథా' తుపాను బీభత్సంతో వాటిల్లిన నష్టంపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నివేదిక అందించింది. మొత్తం రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని కోరారు. 249 మండలాల పరిధిలో 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుపాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

**మంత్రి సత్యకుమార్‌తో చర్చలు సఫలం**

**తక్షణం 250 కోట్లు విడుదలకు అంగీకారం**



అమరావతి,**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).** ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు అంగీకారం తెలిపాయి. వెంటనే మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావేశమయ్యారు. నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. .మిగతాది 2లో...

# తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

**అధికారులకు పవన్ ఆదేశం**



# భౌతికంగా హాజరుకావాల్సిందే

**వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..**

**నవంబర్ 3న భౌతికంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు**

**వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న విజ్ఞప్తి తిరస్కరణ**



2లో.

# బాధితురాలినే పెళ్లాడిన దోషికి శిక్ష రద్దు!

**పోక్సో కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు...**

**దోషికి పడిన పదేళ్ల శిక్షను రద్దు చేసిన సుప్రీంకోర్టు**

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద అసాధారణ అధికారాలను వినియోగించిన ధర్మాసనం**



2లో.

# ఆ సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కింది

**: జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి ప్రచారం**

**చనిపోతే పోటీలో నిలబెట్టవద్దనే**

**పీజేఆర్ చనిపోతే బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టిందని ఆగ్రహం**



హైదరాబాద్,**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరైనా మరణిస్తే వారి స్థానంలో పోటీ పెట్టకూడదనే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆరోపించారు.మిగతాది 2లో...



# మంత్రిగా అజారుద్దీన్

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు**



హైదరాబాద్,**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).** తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు.మిగతాది 2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# దేశ ఐక్యత, సమగ్రతను కాపాడతా

**(మొదటి పేజీ తరువాయి)**

గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నర్మదా నది ఒడ్డున ఉన్న 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద సర్దార్ పటేల్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భారీ పరేడ్, సాంస్కృతిక ప్రదర్శనలు దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఏక్తా శపథ్' (ఐక్యతా ప్రతిజ్ఞ) చేశారు. "దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటానికి నా జీవితాన్ని అంకితం చేస్తానని ఈ రోజు ప్రతిజ్ఞ చేస్తున్నాను. జాతీయ ఐక్యతా స్ఫూర్తితో ఈ ప్రమాణం స్వీకరిస్తున్నాను. దేశ అంతర్గత భద్రతను కాపాడేందుకు కట్టుబడి ఉంటాను" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ఈరోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రధాని మోదీ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అక్కడ నిర్వహించిన 'రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్'ను వీక్షించారు. ఈ పరేడ్‌లో బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ సహా వివిధ రాష్ట్రాల పోలీస్ బలగాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పటేల్‌కు నివాళులర్పించారు. "సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత్ ఆయనకు నివాళులర్పిస్తోంది. దేశాన్ని ఏకీకరణ చేయడంలో ఆయన కీలక శక్తిగా నిలిచారు. జాతీయ సమగ్రత, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎన్నో తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని మోదీ పేర్కొన్నారు. అనంతరం విడుదల చేసిన వీడియో సందేశంలో భారతదేశ ఏకీకరణ శిల్పిగా పటేల్‌ను అభివర్ణించారు. "భావజాల విభేదాలు ఉన్నవారితో కూడా కలిసి పనిచేసి, ప్రజలను ఏకం చేయడంలో సర్దార్ పటేల్‌కు సాటిలేని సామర్థ్యం ఉంది. ఆయన ప్రతి చిన్న విషయాన్ని గమనించి, దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను భాగస్వాములను చేసి, సంస్థానాలను దేశంలో విలీనం చేసి, భిన్నత్వంలో ఏకత్వం అనే మంత్రాన్ని భారతీయులలో మేల్కొల్పారు" అని ప్రధాని వివరించారు. భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

# ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

**(మొదటి పేజీ తరువాయి)**

బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది. అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం సెటిల్‌మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పున:ప్రారంభించాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది. నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్‌మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు

ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సుధాకర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి, వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

# సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే -

**(మొదటి పేజీ తరువాయి)**

అమరావతికి వరల్డ్‌క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరైజ్ బిల్డింగులు ఉండాలని, ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కొన్ని సంస్థలు.. వర్క్ ఫోర్స్.. మెషినరీ.. పూర్తి స్థాయిలో కేటాయించలేదన్నారు.. ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగు పరుచుకోవలని సూచించారు.. ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవ్వనున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..కాగా, గతంలో అమరావతిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని ప్రారంభించిన సమయంలో రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారని గుర్తు చేసిన విషయం విదితమే.. ఇక, రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు.. వాటి రిజిస్ట్రేషన్ విషయంలో.. కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ఇష్టమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని.. ఈ మధ్యే మంత్రి నారాయణ మండిపడ్డారు.. రైతులకు న్యాయం చేస్తామని.. వీలైనంత త్వరలో వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తాం మని మంత్రి నారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే..

# తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

## అధికారులకు పవన్ ఆదేశం




**అమరావతి,అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).**మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలని పకడ్బందీగా రూపొందించాలని మార్గనిర్దేశర చేశారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎపి

## 4నుంచి 6 వరకు లండన్ పర్యటన

## -రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి




**అమరావతి,అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).** ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. నవంబరు 4వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు లండన్ లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలు దేరుతున్నట్లు చెప్పుకొచ్చారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)-2025 ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు వివరించారు. లండన్ పర్యటనలో 30 మంది విదేశీ ప్రతినిధులతో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చలు జరుపుతామని వెల్లడించారు మంత్రి కందుల దుర్గేష్. శుక్రవారం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విదేశీ పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. డబ్ల్యూటీఎం వేదికగా ఏపీ స్టాల్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర పర్యాటక ప్రదేశాలకు ప్రాచుర్యం కల్పిస్తామని తెలిపారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేస్తామనిపేర్కొన్నారు మంత్రి కందుల దుర్గేష్. ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలి వచ్చేందుకు కృషి చేస్తామని వివరించారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. తద్వారా ఏపీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# క్యాబినేట్ హోదాతో సలహాదారులు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కొరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# అమెరికా-భారత్ మధ్య రక్షణ ఒప్పందం

**ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశంపదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం**

**రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి**

**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).**

అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# భౌతికంగా హాజరుకావాల్సిందే

**వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..**

**అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).**

వీధి కుక్కల నియంత్రణ కేసులో పలు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించని సీఎస్‌లు నవంబర్ 3న జరిగే విచారణకు భౌతికంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సదరు సీఎస్‌లను వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయమని మేము ఆదేశిస్తే, వాళ్లు నిద్రపోతున్నారు. కోర్టు ఆదేశాల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. సరే, అయితే వాళ్లనే రానివ్వండి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

వీధి కుక్కల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల మేరకు కంప్లయన్స్ అఫిడవిట్లు దాఖలు చేయనందున, పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాల సీఎస్‌లు నవంబర్ 3న తమ ముందు హాజరు కావాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 27న ఆదేశించిన విషయం తెలిసిందే. ఆగస్టు 22న సుప్రీంకోర్టు ఈ కేసు పరిధిని ఢిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు అవసరమైన వనరుల (డాగ్ పౌండ్స్, పశువైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది, వాహనాలు, బోనులు) పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఏబీసీ నిబంధనలు దేశమంతటా ఒకేలా వర్తిస్తాయని పేర్కొంటూ రాష్ట్రాలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చింది. ఢిల్లీలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్నారంటూ వచ్చిన మీడియా కథనాల ఆధారంగా సుప్రీంకోర్టు జూలై 28న ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరుపుతోంది.

# ఆ సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కింది

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. గతంలో పీజేఆర్ మరణించినప్పుడు బీఆర్ఎస్ దుర్మార్గంగా వారి అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. నగరానికి గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత పీజేఆర్‌దేనని కొనియాడారు. అలాంటి పీజేఆర్‌పై పోటీకి దింపిన బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో కూడా సెంటిమెంట్‌ను నమ్ముకున్నారని ఆరోపించారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా ఈ ప్రాంతానికి వచ్చారా అని నిలదీశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు వస్తే వారికి వాతలు పెట్టాలని ఓటర్లకు సూచించారు. నవీన్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని హామీ ఇచ్చారు.

# హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదలను రోడ్డుపాలు చేస్తున్నారు

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ క్రమంలో కేటీఆర్ షేక్‌పేట డివిజన్‌లో ప్రచారం చేశారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్డు షో కొనసాగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, హిట్లర్ నశించడాన్ని చూశామని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నాళ్లు ఉంటుందో చూస్తామని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, ఒకవేళ ఓటమి ఎదురైతే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలబడదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చడమా అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఇందిరమ్మ పేదరికాన్ని నిర్మూలించాలని నినదిస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి పేదోళ్లను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు.

మాగంటి సునీత మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఒక కుటుంబమని గోపీనాథ్ చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఎవరికీ భయపడవద్దని, ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు

ప్రజా రిపబ్లిక్

శనివారం 1 నవంబర్ 2025

# ప్రకృతి వైపరీత్యాల సమయంలో గడప దాటని జగన్, చంద్రబాబును విమర్శించడమా

## తుఫాన్ సమయంలో ప్రజలతో ఉన్నది చంద్రబాబునాయుడు -హెలికాప్టర్ షోలు చేసినది జగన్

### టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
ఇటీవల రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన మొందా తుఫాన్ సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలను ప్రశంసిస్తూ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తీవ్రంగా విమర్శించారు. మీడియాతో మాట్లాడుతూ,"వాతావరణ శాఖ హెచ్చరికల తర్వాత చంద్రబాబు ప్రజలను అప్రమత్తం చేసి, పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉంచి ప్రాణనష్టం జరగకుండా కాపాడారు. కానీ, తుఫాన్ తీరం దాటిన తర్వాతే జగన్ మోహన్ రెడ్డికి గుర్తొచ్చింది," అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ శవ రాజకీయాలు చేసే నాయకుడని ఆయన విమర్శించారు. "రైతులకు పంటల బీమా గురించి మాట్లాడే ముందు బ్యాంకులు, వ్యవసాయ అధికారులను ఒకసారి అడిగితే వాస్తవాలు తెలుస్తాయి," అని తిక్కారెడ్డి ఎద్దేవా చేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తుఫాన్ల



సమయంలో కనీసం గడప దాటలేదని, తుఫాన్ తగ్గిన తర్వాత హెలికాప్టర్ షోలు మాత్రమే చేశాడని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో రైతులు దాన్యాన్ని కాపాడుకోవాలంటూ అడిగినప్పుడు వారిపై లాఠీచార్జ్ చేయించావు అది రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు, అన్నారు. హుదూద్, తితిలీ తుఫాన్ల సమయంలో కూడా జగన్ ఒక్క బాధితున్నీ పరామర్శించలేదని ఆయన వ్యాఖ్యానించారు. "అలాంటి నాయకుడు ఇప్పుడు చంద్రబాబు ని విమర్శించడం అంటే చిత్తశుద్ధి లేకపోవడమే," అని తిక్కారెడ్డి అన్నారు. చంద్రబాబు పంటనష్టం అంచనా వేయడం, కేంద్ర సహాయం తీసుకురావడం వంటి చర్యలు తీసుకుంటుండగా, జగన్ మాత్రం తన సొంత చానల్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. "నిజంగా ప్రజల పట్ల మనసుంటే, వరద బాధితులను ఆదుకోవడమే జగన్ చేయాలి," అని తిక్కారెడ్డి హితవు పలికారు.

# ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)** భారత చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు వినగానే ధృఢ సంకల్పం, అచంచల నాయకత్వం, దేశ ఐక్యతకు ప్రతీకగా గుర్తుకు వస్తారని నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో "రాష్ట్ర ఐక్యతా దినోత్సవం" (ఏక్తా దివస్) సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్లు రామకృష్ణ, క్రిస్టోఫర్, సిబ్బంది శ్రీదేవి, కృష్ణమోహన్, భార్గవ్, షబానా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం దినోత్సవం

### ప్రభుత్వం-రైతుల మధ్య వారధిగా జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ

### డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
అంతర్జాతీయ సహకార సంవత్సరం దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా పశువుల అభివృద్ధి సంఘం సమావేశ భవనంలో జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరై మాట్లాడుతూ డీసీఎంఎస్ రైతులు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తోంది. ఈ సంస్థ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను. చిన్నచిన్న సమస్యలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరింపజేస్తాను," అన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, కోఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు ఆర్థిక



భద్రత కల్పించబడుతుందని ఎంపీ తెలిపారు.
డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ %-% "కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు గిట్టుబాటు ధరలు, ఆధునిక టెక్నాలజీ అందుబాటులో ఉంచారు. రైతులు ఈ సదుపాయాలను వినియోగించి ఉత్తమ పంటల ఉత్పత్తి సాధించాలి," అన్నారు.
సంఘ అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు ఎంపీ బస్తిపాటి నాగరాజు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సహకార అధికారి వెంకటకృష్ణ , "జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ సేవలు ప్రశంసనీయం" అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా సహకార





ఆడిట్ అధికారి చెన్నమ్మ , రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కే. రామకృష్ణ ,( డి ఎల్ సి ఓ) నాగారమణయ్య , జయకర్ , పుల్లయ్య , బిజినెస్ మేనేజర్ రాజేష్ కుమార్, సహకార పరపతి సంఘాల సీఈవో లు మరియు డీసీఎంఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజల ఆమోదంతోనే రహదారి విస్తరణ పనులు కొనసాగింపు

### ఉస్మానియా కళాశాల వద్ద కొలతలు పునఃపరిశీలన - సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టే రహదారి విస్తరణ పనులు పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంతోనే కొనసాగిస్తామని నగరపాలక సంస్థ సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణలో భాగంగా, ఉస్మానియా కళాశాల వద్ద కొలతలను రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ బృందం పునఃపరిశీలించింది. గత గురువారం మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొంతమంది బాధితులు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఈ పునఃపరిశీలన చేపట్టామని సిటి ప్లానర్ తెలిపారు. ప్రజల అభ్యంతరాలు, సాంకేతిక అంశాలు, భౌగోళిక పరిస్థితులు అన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరికి అన్యాయం జరగకుండా సమగ్ర చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, ప్లానింగ్ కార్యదర్శులు హుసేనయ్య, వేమనరావు, అక్రం, రవితేజ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే కాటసాని



**పాణ్యం ప్రతినిధి,31,అక్టోబర్, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మండలంలోని పాణ్యం, తోగర్చిడు, అనుపూరు, మద్దూర్, కొండ జూటూర్ మరియు %S%.కొత్తూరు గ్రామంలో మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో మండల నాయకులు, రైతులు,గ్రామ ప్రజలతో కలిసి పర్యటించి నష్టపోయిన బాధితులకు భరోసాను ఇస్తూ వివరాలను సేకరించిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డిగతంలో ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఈ%-%క్రాప్ వ్యవస్థ పక్కాగా ఉండేది. ఆర్బీకేలు సమర్థంగా పని చేసేవి. వాటిలో అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ ఉండి సేవలందించేవారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు కలిసి పని చేయడం వల్ల ప్రతి రైతుకూ ఒక భరోసా ఉండేది. రైతులు ఘోరంగా నష్టపోయారు, వీరిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రచారం మాత్రం గొప్పగా చేసుకున్న చంద్రబాబు ఆచరణలో మాత్రం జీరో అయ్యారు.
నాడు మన ప్రభుత్వంలో దాదాపు 85 లక్షల రైతులకు దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఉచిత పంటల బీమా అమలు చేశాం. కానీ, ఈరోజు కేవలం 19 లక్షల ఎకరాలకు మాత్రమే,19 లక్షల రైతులకు మాత్రమే పంటల బీమా ఉంది. ఎవరైతే బ్యాంకులో రుణం తీసుకున్నారో వారికే పంటల బీమా సదుపాయం ఉంది. బ్యాంకర్లు రుణాలు ఇచ్చినప్పుడు, ఇన్సూరెన్స్ కట్టించారు కాబట్టి, కేవలం 19 లక్షల రైతులకు మాత్రమే బీమా సదుపాయం ఉంది. మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి నష్టపోయిన మొక్క జొన్న, మిరప,పంటలను పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతుకూ తక్షణ నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ఇన్‌పుట్ సబ్సిడీ పూర్తి స్థాయిలో అందించాలని కాటసాని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులకు, సూర్యనారాయణ రెడ్డి, బీసీ నాయకులు నాగేంద్ర, కరుణాకర్ రెడ్డి,బాబు, పాణ్యం మండల నాయకులు, స్థానిక ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

## మంత్రి టీజీ భరత్ -దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 15వ వార్డు పరిధిలోని దామోదరం సంజీవయ్య మున్సిపల్ పార్క్‌లో 15వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పామన్న ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,"ప్రతి సంవత్సరం దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని 15వ వార్డులో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయం. నగర శుభ్రత, పారిశుధ్యాన్ని కాపాడడంలో వీరి సేవలు వెలకట్టలేనివి," అని అన్నారు. తాను విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా ఈ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించామని తెలిపారు. నగర పారిశుధ్యాన్ని మెరుగుపరిచే దిశగా కార్మికులు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. కర్నూలు నగర అభివృద్ధి గురించి మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్,"నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ స్థాయిలో శరవేగంగా చర్యలు కొనసాగుతున్నాయి. ప్రతి వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ కార్పొరేటర్లు, నాయకులు కృషి చేస్తున్నారు," అన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించి నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో 15వ వార్డు కార్పొరేటర్ శివమ్మ, పార్టీ నాయకులు అబ్బాస్, జేమ్స్, రవికుమార్, బూత్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న డీఎస్పీ. భార్గవి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 31,( రిపబ్లిక్ న్యూస్).**
కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో, అలాగే వివిధ కేసులను చేదించడంలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. వ్యాస్ ఆడోటోరియంలో ఈరోజు జరిగిన క్రైం మీటింగ్ లోగత నెలలో కర్నూలు జిల్లాలో పర్యటించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో వృత్తి పరంగా డ్యూటీ చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే సబ్ డివిజన్ లో కూడా డ్యూటీలో ప్రతిభ కనభరించిన డీఎస్పీ భార్గవి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొందారు. అందులో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు, పట్టణ ఎస్సై మధుసూదన్ రెడ్డి లను కూడా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినధించి ప్రశంసా పత్రాన్ని అందించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## కొవ్వొత్తుల ర్యాలీతో పోలీసుల నివాళి -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ కర్నూలు పట్టణంలో పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ పోలీసులు స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి పోలీసు అధికారులు, సిబ్బంది భారీగా పాల్గొన్న ఈ ర్యాలీ కర్నూలు పోలీసు కార్యాలయం, కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమై పెద్ద మార్కెట్ రోడ్డులోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ %-% "అమరులైన పోలీసు సిబ్బంది త్యాగాలు మనకు ఆదర్శం. వారిని స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాం," అని తెలిపారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ, "పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అక్టోబర్ 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించాం,"



అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ 2వ బెటాలియన్ డిఎస్పీలు ఎస్.ఎం. భాషా, రవికిరణ్, వెంకటశివుడు, వెంకటరమణ, అలాగే సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఎపిఎస్పీ, ఎస్‌డిఆర్ఎఫ్, ఎఆర్, సివిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కొవ్వొత్తులు వెలిగించి "పోలీసు అమరవీరులకు జోహార్లు" అంటూ నినాదాలు చేస్తూ పోలీసులు భావోద్వేగభరితంగా ర్యాలీని కొనసాగించారు.





# బాలికలలో వ్యవసాయ పెంపునకు కేవీకేలో అవగాహన యాత్ర



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 31(,రిపబ్లిక్ న్యూస్):**ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం , బనవాసి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు బాలికల హైస్కూల్ విద్యార్థినుల అవగాహన యాత్ర (ఎక్సపోషర్ విజిట్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి కేవీకే యొక్క లక్ష్యాలు, విధులు మరియు రైతులకు అందించే వివిధ సేవల గురించి విద్యార్థినులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ రైతు విజ్ఞాన కేంద్రాలు వ్యవసాయ సాంకేతికతను గ్రామీణ రైతులకు చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని, యువత, ముఖ్యంగా బాలికలు, వ్యవసాయ రంగంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయ శాస్త్రం, అగ్రిబిజినెస్, మరియు గ్రామీణ అభివృద్ధి రంగాల్లో మంచి అవకాశాలు పొందవచ్చని చెప్పారు. దేశ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయం మౌలిక బలం అని, కాబట్టి సైన్స్ ఆధారిత పద్ధతులను నేర్చుకోవడం ప్రతి విద్యార్థి కర్తవ్యమని సూచించారు. అనంతరం విద్యార్థినులు కేవీకేలో ఏర్పాటు చేసిన తేనెటీగల పెంపకం, కూరగాయల తోటలు, పశు పోషణ, బయోఫర్టిలైజర్లు, విత్తన ఉత్పత్తి, మరియు జీవ వ్యవసాయ నమూనాలు వంటి ప్రదర్శనా యూనిట్లను సందర్శించి అవగాహన పొందారు. విద్యార్థినులు ఈ కార్యక్రమం ద్వారా రైతుల జీవన విధానం, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, మరియు శాస్త్రీయ పద్ధతులపై విలువైన జ్ఞానం పొందినట్లు తెలిపారు. కార్యక్రమం నిర్వహణలో డా. కె. రాఘవేంద్ర చౌదరి గారితో పాటు కేవీకే శాస్త్రవేత్తలు, యువ నిపుణులు మరియు సిబ్బంది మొత్తం చురుకుగా పాల్గొన్నారు.

# కర్నూలులో అధునాతన ట్రాఫిక్ బారికేడ్స్ ప్రారంభం

## కర్నూలులో ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేత బారికేడ్స్ ఆవిష్కరణ

## ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలి -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
కర్నూలు: నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, రహదారి భద్రతా చర్యల బలోపేతానికి భాగంగా అధునాతన ట్రాఫిక్ నియంత్రణ బారికేడ్స్‌ను శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం కర్నూలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు"కర్నూలు ట్రాఫిక్ పోలీసులు వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయకుండా ఉండేందుకు విద్యార్థులకు లైవ్ డెమోలు, రోడ్డు నమూనాలు చూపించనున్నాం" అని చెప్పారు. అతను ఇంకా మాట్లాడుతూ "జాతీయ రహదారులపై ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుంది" అన్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్, బాలాజీ ఆయిల్స్, వస్త్రాలయ షాపింగ్ మాల్ వంటి సామాజిక బాధ్యత కలిగిన సంస్థల సహకారంతో 80 బారికేడ్స్ అందించబడినట్లు తెలిపారు. ఈ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్‌ను మరింత క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమానికి ముందు ట్రాఫిక్ పోలీసులు, షోరూమ్‌ల యువకులు కలిసి హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు మన్సూరుద్దీన్, కిమ్స్ హాస్పిటల్ సీఓఓ డా. సునీల్ కుమార్, జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ సీఈఓ డా. చంద్రశేఖర్, బాలాజీ ఆయిల్స్ అధినేత షరఫ్ సత్యదేవ, వస్త్రాలయ షాపింగ్ మాల్ అధినేత వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఎస్సైలు మరియు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# గౌతమ్ స్కూల్ ను విచారణ చేసిన ఎంఈఓ

## -సరైన అనుమతులు లేని స్కూల్ ను సీజ్ చేయాలి

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 31,(రిపబ్లిక్ న్యూస్)**
సరైన అనుమతులు లేని పాఠశాల పై విచారణ జరపండి అని విద్యార్థి సంఘాలు డీఈఓ గారికి ఫిర్యాదు చేయగా వారు విచారణ అధికారిగా గూడూరు ఎంఈఓను వేయడం జరిగింది ఆమె ఈరోజు విచారణ చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఆఫ్రిది ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ ఏపీఎస్యు జిల్లా కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ గూడూరు మండలం కే నాగలాపురం గ్రామంలో ఉన్నటువంటి గౌతమ్ విద్యానికేతన్ పాఠశాలలో ఎంఈఓ ఆధ్వర్యంలో విచారణ జరగగా మేము ఫిర్యాదు చేసినటువంటి సమస్యలు ఎంఈఓ విచారించగా ఆ సమస్యలు నిజమేనని తేల్చడం జరిగింది ఆ పాఠశాలలో విద్యార్థులకు సరైన వసతులు మరియు పాఠశాలకి అనుమతులు లేకపోయినా





ప్రభుత్వనియమించినటువంటి ఫీజు అధిక మొత్తంలో వసూలు చేయడం జరుగుతుంది అన్ని ఇవేకాక బుక్స్ యూనిఫామ్ అమ్ముతున్నట్లు స్పష్టంగా తేలడం జరిగింది ఇవే కాకుండా డొనేషన్ స్పెషల్ ఫీజులని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు జి ప్లస్ వన్ బిల్డింగ్ ఉన్నా కూడా ఎలాంటి ఫైర్ పర్మిషన్ లేకపోవడం అంటే చాలా సిగ్గుచేటు అని అదేవిధంగా ఆ పాఠశాలలో చదువుతున్నటువంటి 400 మందికి పైగా విద్యార్థులు చదువుతూ ఉన్న విద్యార్థులు తగ్గట్టు మరుగుదొడ్లు లేకపోవడం సిగ్గుచేటు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు,ప్రభుత్వం నియమించినటువంటి ఫీజులు నోటీస్ బోర్డు కూడా ఆయన అతికించలేదని వీటన్నిటి పైన ఎంఈఓ సమగ్ర విచారణ చేయడం జరిగింది అని వారు అన్నారు త్వరలో ఎంఈఓ గారు పై అధికారులకు నివేదిక పంపి, స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకుంటామని వారు మాకు హామీ ఇవ్వడం జరిగింది.

# విశ్వశాంతి మహాయోగ మహోత్సవం

## ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 31,(రిపబ్లిక్ న్యూస్):**87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న అతిరుద్ర హోమంలో కుటుంబసమేతంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి పూజా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు.అంతకుముందు ఎమ్మెల్యే దంపతులకు స్థానిక నాయకులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.

# కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## పనిగంటలు పెంపుకు వ్యతిరేకంగా పోరాడుదాం

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 31,(రిపబ్లిక్ న్యూస్):**
కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటల నిర్వహిస్తున్న ఏఐటీయూసీ 106,వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ జండా ఆవిష్కరిస్తున్న ఏ యు టీ ఐ సి తాలూకా అధ్యక్షుడు వీరేష్ ఎగరవేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది
ఈ సందర్భంగా ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు,వీరేష్,ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి,విజేంద్ర మాట్లాడుతూ 106ఏళ్ల క్రితం దేశంలో ఏర్పడిన మొట్ట మొదటి కార్మిక సంఘం, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సంఘం, బానిస వ్యవస్థకి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘం, దేశంలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల రక్షణ కోసం పోరాటం చేసిన సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న అన్ని హక్కులను కాలరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాల వ్యవహారశైలి ఉందని , కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మునిగి తేలుతున్నాయని ఆరోపించారు. కార్మిక ఓట్లతో గద్దె నెక్కిన ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు8 గంటల పనిదినాలు, 44 కార్మిక చట్టాలు, కార్మిక సంఘం ఏర్పాటు, సమ్మె హక్కు, పారిశ్రామిక వివాదాల చట్టం తదితర అనేక చట్టాలు సాధించుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వీటన్నిటికి తిలోదికాలు ఇచ్చి నాలుగు లేబర్ కోడ్లుఅమలు పరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు పాల్పడిందని విమర్శించారు. కార్మిక చట్టాలు సాధించుకోవడం, నాలుగు లేబర్ కోడ్లు ఉపసంహరించేందుకు కోసం పోరాటాలు చేసేందుకు 31వ తేదీన కార్మిక వర్గం ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సెంట్రల్ లేబర్ పాలసీ... ఆ నాలుగు లేబర్ కోడ్లను మరింత బలోపేతం చేయడం, కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా ఉంది తప్ప కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం కాపాడుకునే విధంగా లేదన్నారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా డ్రాఫ్ట్ ప్రవేశపెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, నాలుగు లేబర్ పాలసీలకు వ్యతిరేకంగా నవంబర్ 26వ తేదీన దేశ వ్యాప్తంగా 12 కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, వివిధ రాష్ట్రాలలో ఉన్న కార్మిక సంఘాలు ఐక్యంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని, జిల్లాలో కూడా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సిపిఐ నాయకులు రంగన్న,పంపన్న గౌడ్,దాదావాలి, కేజీ జబ్బర్,శివ, వీరాంజి గౌడ్, శ్రీరాములు, మాలిక్, వీరేష్, ఖాజా,భీమేష్, నరసింహులు, నాగరాజు,రవి తదితరులు పాల్గొన్నారు

# "మొదటి రోజు వచ్చి వెళ్లిపోయారు... తర్వాత ఎవరూ కనిపించలేదు"

## కుటుంబ సభ్యుల ఆవేదన

## ప్రమాదం నాటి హడావుడి... తర్వాత ఎవరూ కనిపించలేదు

### విషవాయువులు పీల్చిన గుణసాయి పరిస్థితి ఆందోళనకరం కుటుంబం: మాటలు కాదు, చర్యలు కావాలి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో విషవాయువులు పీల్చి తీవ్ర అస్వస్థతకు గురైన గుణసాయి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉన్నారు.కోనసీమ జిల్లా అమలాపురం సమీపంలోని కాటరేని కోనకు చెందిన గుణసాయి, భార్య అరుణ, నాలుగేళ్ల కుమారుడితో కలిసి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. బెంగళూరులో యూపీవీసీ విండోస్ ఫిట్టింగ్ పనికి వెళ్లేందుకు బయలుదేరిన ఆయన ఈ ప్రమాదానికి గురయ్యారు.గుణసాయి బావమరిది తెలిపారు "మొదటి రోజు అధికారులు, మీడియా హడావుడి చేశారు. ఇప్పుడు ఎవరూ కనిపించడం లేదు. వైద్యులు ఇంకా మూడు నెలల చికిత్స అవసరమని చెప్పారు. గుణసాయిని పెద్ద ఆసుపత్రికి తరలించమన్నారు కానీ ఆ ఖర్చులు మేము భరించలేము. ప్రభుత్వం నుంచి సహాయం రావడం లేదు," అని ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని కోరుతూ "గుణసాయికి మెరుగైన వైద్యం, తక్షణ ఆర్థిక సాయం కావాలి. మాటలు కాదు, చర్యలు కావాలి," అని విజ్ఞప్తి చేసింది.

# 2 రోజుల క్రితం భవనాసి వాగులో గల్లంతైన జల్లే.నాగేశ్వరరావు మృతదేహం లభ్యం


## :-కె.సురేష్ బాబు, ఎస్సై పాములపాడు


**పాములపాడు అక్టోబర్ 31 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, 28వ తేదీ సాయంత్రం చెలిమిల్ల గ్రామం దగ్గర భవనాసి వాగులో గల్లంతైన నాగంపల్లె గ్రామానికి జల్లె నాగేశ్వరరావు మృతదేహం ఈరోజు లభ్యమైనట్టు ఎస్సై- కే.సురేష్ బాబు తెలిపారు.
మోంథా తుఫాను వల్ల కురిసిన భారీ వర్షానికి చెలిమిల్ల గ్రామం దగ్గర భవనాసి వాగు ఉధృతికి కొత్తపల్లి మండలంలోని, నాగంపల్లె గ్రామానికి చెందిన జల్లె.నాగేశ్వరరావు బుధవారం ప్రమాదవశాత్తు బైక్ పై వస్తూ గల్లంతు కావడం జరిగింది. ఈ సమాచారం అందిన వెంటనే నంద్యాల జిల్లా ఎస్పీ-సునీల్ షేరాన్ కర్నూలు నుంచి (ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్) రెస్క్యూ టీంను రప్పించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజీ నాయిక్ సూచనలతో ఆత్మకూరు రూరర్ సిఐ - ఏం.సురేష్ కుమార్ రెడ్డి మరియు ఎస్సై- కే.సురేష్ బాబు వారి సిబ్బంది, పాములపాడు తహసీల్దార్ సుభద్రమ్మ వారి సిబ్బంది ఆధ్వర్యంలో ప్రమాదం జరిగిన స్థలం నుండి సుమారు 5 కిలోమీటర్ల వరకు ముమ్మర గాలింపు చేపట్టడం జరిగినది. రెండు రోజులు ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది మరియు నాగంపల్లి, పాములపాడు జాలర్లు తెప్పల ద్వారా రాత్రింబవళ్లు జల్లే నాగేశ్వరరావు మృతదేహం కొరకు గాలింపు చర్యలు చేపట్టారు. నిన్న నీటిలో అతని టూ వీలర్ బైక్, అడ్డ పంచె లభించగా, ఈరోజు శుక్రవారం లింగాల గ్రామం దగ్గర కల్లు ఈదుల వాగులో గడ్డి పొదల మధ్యలో మృతదేహం లభ్యం కావడం జరిగింది.











అనంతరం ఎస్సై- కే.సురేష్ బాబు కేసు నమోదు చేసుకొని, జల్లే నాగేశ్వరరావు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి, కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు - షేక్షావలి, రామేశ్వరయ్య, ఎం.వి.రమణ, కానిస్టేబుల్ లు -ఎం.టావేశ్వరుడు, ఎం.కృష్ణారెడ్డి, తదితర సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి: కలెక్టర్ డా. ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
వార్డులను శుభ్రంగా ఉంచి సదుపాయాలు సక్రమంగా నిర్వహించాలి లెప్రసీ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు
ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ ఆసుపత్రి వార్డులను పరిశీలించారు. క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూరో సర్జరీ, రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ యూనిట్, మానసిక రోగుల వార్డు, డెర్మటాలజీ, ఫిమేల్ ఆర్థో, మేల్ ఆర్థో వంటి విభాగాలను ఆమె పరిశీలించి రోగుల బాగోగులు తెలుసుకున్నారు. క్యాజువాలిటీ వార్డులో ట్రీట్మెంట్ తీసుకుంటున్న తిమ్మప్ప కుటుంబ సభ్యులను కలెక్టర్ పరామర్శించి, వెంటనే ఐసీయూ బెడ్ సిద్ధం చేయాలని సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. ఇతర రోగులతో మాట్లాడుతూ, వైద్యులు అందుబాటులో ఉన్నారా? మందులు, భోజనం సమయానికి అందుతున్నాయా? అని వివరాలు తెలుసుకున్నారు.
రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ యూనిట్‌లో బస్సు ప్రమాదంలో గాయపడిన గుణ సాయిని కలెక్టర్ పరామర్శించారు. వైద్యులు అతని ఆరోగ్యం మెరుగుపడుతోందని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో గుండె సంబంధిత చికిత్స పొందుతున్న దేవదానం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. న్యూరో సర్జరీ వార్డులో 14 ఏళ్ల ప్రకాష్‌తో కూడా కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.
వైద్యాధికారులతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఎల్లప్పుడూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి, నీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.
జిల్లాలో లెప్రసీ (కుష్టు వ్యాధి) నిర్మూలన దిశగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని లెప్రసీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. న్యూరో సర్జరీ, యూరాలజీ ఆపరేషన్ థియేటర్‌లను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీర్లను ఆదేశించారు.
కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ డీఎంహెచ్ఓ డా. భాస్కర్, జిహెచ్ఏఓ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని దర్శించుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్)**శుక్రవారం నాడు,పాణ్యం మండలం : %S%.కొత్తూరు గ్రామంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,దర్శించుకున్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌లలో రుచికరమైన భోజనం

**పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి కలెక్టర్ డా. ఏ. సిరి**

**క్యాంటీన్‌లలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచనలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వారం భోజనం కొంచెం కారంగా ఉండాలని ప్రజలు సూచించగా, ఆ మేరకు చర్యలు తీసుకున్నామని సిబ్బంది తెలిపారు.
కలెక్టర్ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోగా, వారు "ఇప్పుడు భోజనం రుచికరంగా ఉంది, నాణ్యత బాగుంది" అని సంతోషం వ్యక్తం చేశారు. భోజనం ప్రతి ఒక్కరికీ సరిపడేలా, ఎవరూ తక్కువ పొందకుండా అందించాలన్నారు.
రోజువారీ టోకెన్ల వివరాలు అడిగిన కలెక్టర్‌కు సిబ్బంది సుమారు 650 టోకెన్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి టోకెన్ల సంఖ్యను పెంచే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.
క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భోజన ప్రాంగణం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి అని ఆమె స్పష్టంగా తెలిపారు.

# తిప్పాయపల్లె గ్రామంలో వర్షం కులిన ఇల్లు దేవాలయంలోని వృద్ధురాలు ఆశ్రయం




**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం,ఓర్వకల్లు మండలం తిప్పాయపల్లె గ్రామానికి చెందిన చాకలి మద్దమ్మ అనే వృద్ధురాలు పండుకునే స్థలం లేక, నానా అవస్థలు పడుతుంది. గ్రామ దేవాలయంలోనే పండుకుంటూ జీవనం సాగిస్తుంది. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఉన్న ఇల్లు వర్షానికి వర్షాల కారణంగా మిద్దె కూలి పడటం జరిగింది, పడిపోవడంతో ఉండేందుకు వీలు లేక దేవాలయంలోనే పండుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహాయం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మద్దమ్మ పరిస్థితి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. చాకలి మద్దమ్మపై ఉన్నత అధికారులు ప్రభుత్వం ఆమెను ఆదుకోవాలని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది, చాకలి మద్దమ్మ కు పింఛను రావడం వలన ఆమె జీవన్ సాగిస్తుంది

# ఘనంగా ఏక్తా దినోత్సవం - అలరించిన 3కె రన్



**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 31 రిపబ్లిక్ న్యూస్**
మండల కేంద్రమైన చౌడేపల్లి లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏకతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు శాఖ ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 3కె రన్ ను నిర్వహించారు ఉదయాన్నే కళాశాలలో మాజీ ఉప ప్రధాని అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన భారత దేశానికి చేసిన సేవలను వివరించారు సమైక్యతవాదం ఆయన నినాదమని ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చునని సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క మాటలను ఆదర్శంగా తీసుకుని ఆ విధంగా యువతీ యువకులు నేర్చుకోవాలని పలువురు వక్తలు కోరారు. అనంతరం త్రీ కే రన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఐ మణికంఠేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జయప్రకాష్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలాజీ, కళాశాల అధ్యాపకులు ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో పల్లె సింధూర, పల్లె రఘునాథ్ ప్రత్యేక పూజలు




**అనంతపురం గుంతకల్లు, అక్టోబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**
మండల కేంద్రంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంతకల్లు మండలం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపుర శిఖరంపై కలశం ప్రతిష్ట కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా పల్లె సింధూర రెడ్డి తోపాటు పల్లె రఘునాథ్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, బండారు శ్రావణి, అమిలీనేని సురేంద్రబాబు ,పరిటాల సునీతకు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,స్థానిక ప్రజాప్రతినిధులు పూర్ణా కుంభ మేళాలతో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ పూజారులు ప్రత్యేక స్వాగతం పలికారు. కసాపురంలో నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో పల్లె సింధూర, పల్లె రఘునాథ్ కి పూర్ణకుంభ మేళాలతో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయం చుట్టూ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షణ చేశారు. నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ పూజారులు పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు స్థానిక శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

# ప్రతి వారం మండలాల పర్యటన తప్పనిసరి

**- ప్రభుత్వ సేవల అమలుపై కలెక్టర్ ఆదేశాలు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
నియోజకవర్గ మరియు మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం తప్పనిసరిగా తమ కేటాయించిన మండలాలకు వెళ్లి ప్రభుత్వ సేవల అమలు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మూడు రోజుల పాటు జరుగుతున్న 91 శాఖల ఇంటరాక్టివ్ సెషన్‌లో భాగంగా, పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, ఎనర్జీ, నెడ్‌క్యాప్, హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, మైన్స్ అండ్ జియాలజీ, సంక్షేమ శాఖలు, మున్సిపాలిటీలు, పబ్లిక్ హెల్త్ తదితర విభాగాల అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమావేశమయ్యారు.
కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ సెంటర్లు, సచివాలయాలను సందర్శించి, సేవల నాణ్యతను పరిశీలించాలని సూచించారు. వైద్యసేవల అమలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం, తాగునీరు, వసతుల స్థితి వంటి అంశాలపై సమగ్రంగా పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కారానికి తగిన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లలో 15 రోజులకు ఒకసారి డాక్టర్‌తో పాటు ఏఎన్ఎంలను పంపాలని కలెక్టర్ డీఎంహెచ్ఓను ఆదేశించారు. హాస్టళ్లలో తాగునీరు, నాణ్యమైన భోజనం, విద్యాబోధన, టాయిలెట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రూరల్ ప్రాంతాల్లోని హాస్టళ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్‌లు నిర్మించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్, అర్బన్ హాస్టళ్లకు మున్సిపల్ కమిషనర్లు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బిసి హాస్టళ్లలో రూ.89 లక్షలతో జరుగుతున్న మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని (ఏ పి ఈ డబ్ల్యూ ఐ డి సి) అధికారులను ఆదేశించారు. సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, ముళ్ళపొదలు తొలగింపు వంటి కార్యక్రమాలు ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించాలన్నారు. బిసి హాస్టళ్లలో పదవతరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని కూడా ఆదేశించారు.
హాస్టళ్లలో టోల్ ఫ్రీ నంబర్ 1800-425-4299 (కంట్రోల్ రూమ్) ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సూచనలు ఉంటే తెలియజేయండి



**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**
కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలపై ఏవైనా సూచనలు ఉంటే వాటిని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ సెంటర్స్" ప్రక్రియలో భాగంగా కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం నుండి ఇప్పటికే ఆదేశాలు అందాయని తెలిపారు.
జిల్లాలో ప్రస్తుతం 2,203 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్తగా 240 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని వివరించారు. క్రొత్తగా ప్రతిపాదించిన కేంద్రాలపై పార్టీలు తమ సూచనలు, అభ్యంతరాలను తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ సి. వెంకటనారాయణమ్మ, బహుజన సమాజ్ వాదీ పార్టీ తరఫున డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, బిజెపి పార్టీ తరఫున పి.టి. సాయి ప్రదీప్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున బజారన్న, తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్.వి. ప్రసాద్, మదన్ మోహన్, నాగేశ్వరరెడ్డి, రామకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పుల్లారెడ్డి, జనసేన పార్టీ తరఫున తల్లా మంజునాథ్ (డైరెక్టర్, వాల్మీకి కార్పొరేషన్), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## మోంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, అక్టోబర్ 31:(రిపబ్లిక్ న్యూస్)** మోంథా తుఫాన్ ప్రభావంతో నందిగామ మండలం మాగల్లు గ్రామ పరిసరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శుక్రవారం గ్రామాన్ని సందర్శించి, రైతులతో మాట్లాడారు.ఎంఎల్ఏ పంట పొలాల్లో తుఫాన్ వల్ల కలిగిన నష్టాన్ని పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్న ఆయన, ప్రభుత్వం నుండి తగిన పంట నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల అధికారులు, ఏటిపట్టు గ్రామ నాయకులు, మాగల్లు గ్రామ రైతులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను త్వరగా అంచనా వేసి రైతులకు సహాయం అందించేందుకు అధికారులు తగిన సూచనలు అందించారు.

## నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవం



**గుంతకల్ అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు నెట్టికంటి ఆంజనేయ స్వామి వారీ రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా అధ్యక్షులు, కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ హాజరై నెట్టికంటి ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది..... ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ జంగాల సుకన్న అరుణ్ కుమార్ నారాయణస్వామి ఆచారి రామాజీ రాజు రాయల్ గుంతకల్లు నియోజకవర్గం టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతికి నివాళి

### ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి.

**నివాళులర్పించిన కళారాధన, లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు**

**స్వాతంత్ర్యం తర్వాత భారతదేశాన్ని పటిష్ట పరిచిన మహోన్నతుడు సర్దార్ వల్లభాయ్ పటేల్: డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):**శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ప్రథమ హోం శాఖ మంత్రి, ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా స్థానిక కళారాధన,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కళారాధన, లయన్స్ క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళారాధన ప్రధాన కార్యదర్శి,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్వాతంత్ర్యం తర్వాత 500 కు పైగా స్వతంత్ర సంస్థానాలను, నైజాం ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసి దేశాన్ని పటిష్టపరిచిన మహోన్నతుడని కొనియాడారు. బార్డోలి సత్యాగ్రహానికి నాయకత్వం వహించి, మహాత్మా గాంధీ ముఖ్య అనుచరుడిగా దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించిన మహనీయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సర్దార్ పటేల్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో సర్దార్ సరోవర్ ప్రాజెక్టు సమీపంలో సర్దార్ పటేల్ భారీ విగ్రహాన్ని సమైక్యతకు ప్రతీకగా నిర్మించి సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్ఞాపకాలు చిరస్మరణీయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రంగస్వామి,లయన్స్ క్లబ్ సభ్యులు రామయ్య, వెంకటరమణ, కార్యాలయ కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్ పోలీస్ స్టేషన్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు





**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం నాడు,ఓర్వకల్ పోలీస్ స్టేషన్‌లో భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పండు, పోలీస్ సిబ్బంది పాల్గొని పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.

## క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ కేసుల ఆదారంగా సమీక్ష సమావేశం ఏర్పాటు

**రోడ్డుప్రమాదాలు, సైబర్ క్రైమ్ మొదలగు వాటిపై విస్తృత అవగాహన కల్పించాలి**

**శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయండి - జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ సునీల్ షరాన్**





**నంద్యాల క్రైం, అక్టోబర్ 31, (రిపబ్లిక్ %అవ ం%):** జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షరాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగింది. ఈ సమావేశం నందు పెండింగ్ కేసులు వాటి స్థితిగతులను క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ నందు అప్లోడ్ చేసిన వాటి ఆధారంగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు, పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి , నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సీసీటీఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు.అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు, వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యుఐ కేసులు, పిటి కేసులు , మర్డర్ , సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యక దృష్టి ఉంచాలని నేరం చేసిన వారికి శిక్ష పడేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. మిస్సింగ్ కేసులు, అన్ ఐడెంటిఫైడ్ డెత్ బాడీ కేసులో క్రిమినల్ ఇంటిలిజెన్స్ సిస్టం అప్లికేషన్ లో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుని కేసులలో పురోగతి సాధించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలి.ఎన్.డి.పి.ఎస్., పోక్సో కేసులలో నిందితులపై నిఘా ఉంచాలి. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డ్ లు,క్యాట్ ఐస్,రోడ్డు బోర్డర్ లైన్స్ మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు ఆదిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. జిల్లా బోర్డర్, టోల్ గేట్ లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తు గంజాయి,అక్రమమద్యం, పిడీఎస్ రైస్ ఇతర నిషేదితమైనవి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి,మద్యం పిడీఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, భాహిరంగ మధ్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి.నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి జావలి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నంద్యాలలో భారత హాకీ శతాబ్ది ఉత్సవాలు

**నవంబర్ 7వ తేదీ ఎస్పీజీ స్కూలు మైదానంలో**

**“భారత హాకీ చరిత్ర- ధ్యాన్ చంద్ ప్రాముఖ్యత” అంశంపై 4 వ తేది తెలుగులో వ్యాసరచన,6 వ తేదీన ఆంగ్లంలో వక్తృత్వ పోటీలు.**

**నంద్యాల కు చెందిన హాకీ వెటరన్ క్రీడాకారులకు సత్కారం**

**గిన్నిస్ బుక్ రికార్డు దిశలో ఏడవ తేదీ దేశవ్యాప్తంగా నంద్యాల తో సహా 1000 మైదానాలలో హాకీ మ్యాచ్ ల నిర్వహణ.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):**భారత జాతీయ హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని నంద్యాలలో ఎస్ పి జి స్కూలు మైదానంలో నవంబర్ 7వ తేదీ నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో నంద్యాల హాకీ సంఘం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ నవంబర్ 7వ తేదీ నిర్వహించే కార్యక్రమాలు వివరించారు.భారత హాకీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా గిన్నిస్ బుక్ రికార్డుల్లో నమోదు కోసం దేశవ్యాప్తంగా నవంబర్ 7వ తేదీ వెయ్యి హాకీ మ్యాచ్ లు నిర్వహిస్తున్నారని, నంద్యాలలో కూడా ఆరోజు హాకీ మ్యాచ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజు నంద్యాల నుండి హాకీలో రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొన్న పూర్వ క్రీడాకారులను సత్కరించడం జరుగుతుందన్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా నంద్యాల లో ఉన్న హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు “భారత హాకీ చరిత్ర - హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ప్రాముఖ్యత “ అంశంపై 4 వ తేదీ తెలుగులో వ్యాసరచన పోటీలు, ఆరవ తేదీ అదే అంశంపై ఆంగ్లంలో వక్తృత్వ పోటీలు స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు ఏడవ తేదీ ఎస్పీజీ మైదానంలో జరిగే ఉత్సవంలో బహుమతి ప్రధానం చేస్తామన్నారు. భారతదేశం హాకీలో 1928 నుండి 1964 వరకు వరుసగా ఏడుసార్లు ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిందని తిరిగి 1980లో మరొకసారి బంగారు పతకం సాధించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఒకసారి రజత పతకం నాలుగు సార్లు కాంస్య పతకాలు భారతదేశ ఒలింపిక్స్ లో సాధించిందని వివరించారు. విద్యార్థులలో,యువతలో జాతీయ క్రీడ అయిన హాకీ పై ఆసక్తి పెంచాలనే ఆశయంతో శతాబ్ది ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.రానున్న కాలంలో భారతదేశం పురుషులు ,మహిళల రెండు విభాగాలలో కూడా ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అందుకోసం హాకీ ఇండియా విశేషంగా కృషి చేస్తున్నదని అన్నారు.హాకీ ఆంధ్ర అధ్యక్షులు చాణక్య రాజు పర్యవేక్షణలో, నంద్యాల హాకీ సంఘం అధ్యక్షులు పాల్ రాజారావు, కార్యదర్శి ముత్యంరాజు, సంయుక్త కార్యదర్శి దివాకర్, ఉపాధ్యక్షులు స్టీఫెన్,కోచ్ శ్రావణ్, కార్యవర్గ సభ్యుడు కెనడి లు ఉత్సవాల నిర్వహణ ఏర్పాటు చేస్తున్నారు.

పాత్రికేయ సమావేశంలో చాణక్య రాజు, డాక్టర్ రవికృష్ణ లతోపాటు, నంద్యాల హాకీ సంయుక్త కార్యదర్శి జెడ్.ఎస్.పి.దివాకర్, ఉపాధ్యక్షులు స్టీఫెన్,కోచ్ శ్రావణ్ పాల్గొన్నారు.

## కల్లూరు అర్బన్ : 19వ వార్డు నందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాకోటి సంతకాల సేకరణ"పాణ్యం మాజీ ఎమ్మెల్యే





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం నాడు,కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడు ఇంగ్లీష్ మీడియం చదవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ స్కూలను నాడు నేడు కింద ప్రభుత్వ స్కూలను డెవలప్మెంట్ చేసిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిది.తెలుగుదేశం నాయకులు వైసిపి వాళ్ల గురించి ఏమైనా మాట్లాడొచ్చు కానీ వాళ్లను మాట్లాడితే మాత్రం పోలీసులను అడ్డం పెట్టుకొని కేసులు పెట్టే పరిస్థితి ఇప్పుడు మనం చూస్తున్నాం.ఎలక్షన్ల ముందర తెలుగుదేశం నాయకులు హామీలు ఇవ్వడం జరిగింది జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చే పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రజలందరూ కూడా మోస మాటలు నమ్మి ఓట్లేసి మోసపోవడం జరిగింది..అక్క చెల్లెలకు అందరికీ కూడా నెలకు 1500 ఇస్తామని చెప్పడం జరిగింది. సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తామని మోసం చేయడం జరిగింది..మా వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ , వైఎస్ఆర్ చేయూత ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది.తెలుగుదేశం ప్రభుత్వంలో వైన్ షాపులు మొత్తం అక్క చెల్లెలు అసహ్యించుకునే విధంగా కల్లు కాంపౌండ్లను మించిన విధంగా వైన్ షాపుల దగ్గరే కూర్చొని తాగుతున్న పరిస్థితి. పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను దూరం చేయాలన్న దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు తెరతీసింది, దీనిని ఎంత మాత్రం సహించే ప్రసక్తే లేదు, అందులో భాగంగానే మన అధినాయకుడు వైయస్ జగన్ పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గంలో సైతం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేయడం ద్వారా జయప్రదం చేయాలని ప్రజలకి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి.వై రామయ్య డిప్యూటీ మేయర్ సిద్దా రెడ్డి,రేణుక ,వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, నాయకులు, వార్డులోని నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# గ్రోమోర్ మందులో ఇసుక కల్తీ

## కొనుగోలు చేసిన సంచుల్లో ఇసుకే మొత్తం -అనుమానం వచ్చి నాణ్యత పరీక్షించిన రైతులు -మోసపోయామని తెలిసి రైతులు గగ్గోలు

**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలంలోనివెంకటాపురం గ్రామస్తులు ఈనెల 13న మన గ్రోమోర్, కోరమండల్ కంపెనీలలో 4 కేజీల గ్రోమోర్ నాలుగు సంచులను , ఇదే నెల 17న ఒక గ్రోమోర్ సంచి ను రైతులు కొనుగోలు చేయడం జరిగింది. అందులో భాగంగా వరి, మొక్కజొన్న తెగుళ్ల బారికు ఉపయోగపడుతుందనే ఆలోచనతో రైతులు వీటిని కొని పంట పొలాలకు ల్లేటప్పుడు గ్రోమోర్ లో మొత్తం ఇసుకే రావడంతో రైతులు గగ్గోలు పెట్టారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు వాటిని కొనడం జరిగింది. అంతేకాక వాటిని కొన్న రైతులు పంటలకు ఉపయోగించి దిగుబడిన పొందేందుకు ఈ మందులను ఉపయోగించారు. అయితే గ్రోమోర్ కంపెనీ సంచులు డిజైన్లతో రైతులను ఆకర్షించే విధంగా తయారుచేసి వాటిలో గ్రోమోర్ గుళికలు, ఇసుక నింపి మార్కెట్లలోకి తీసుకొచ్చి అప్పనంగా రైతులకు కట్ట బెడుతున్నారు. దీంతో ఫర్టిలైజర్స్ యాజమాన్యం రైతుల నుంచి డబ్బులు దండుకొని దండా కొనసాగి స్తున్నారు. అందులో భాగంగానే అనంతపురం పాతూరు చెరువు కట్ట దగ్గర ఉన్న మన గ్రోమోర్, కోరమాండల్ యాజమాన్యం ఒక్కరాయసముద్రం మండలంలోని వెంకటాపురం రైతులకు పురుగు నివారణకు నకిలీ మందులు ఇచ్చి, రైతుల నడ్డి విడిచి నట్టేట ముంచి యదేచ్ఛగా దండ కొనసాగిస్తున్నారు. గ్రామంలో మూడు ఎకరాల మొక్కజొన్న పొలం, మూడు ఎకరాల వరి పంటలకు పురుగు సోకడంతో మన గ్రోమో, పోరమాండల్ ఫర్టిలైజర్ దుకాణంలో నివారణ మందులు అక్టోబర్ నెలలో గ్రోమోర్ సంచులను కొనుగోలు చేయడం జరిగింది. వాటిని తీసుకొని పంటలలో చల్లే క్రమంలో గ్రోమోర్ కు బదులు ఇసుక రావడంతో రైతులు మొరపెట్టుకున్నారు. గ్రోమోర్ సంచులలోని మందును బిందెలో ఉన్న నీటిలోకి వేయగా ... కరుగుతుందని పరీక్ష చేశారు. శుక్రవారం గ్రోమోర్ మందును పరీక్ష చేసిన అనంతరం అది ఒరిజినల్ గ్రోమోర్ మందు కాదు మొత్తం ఇసుకేనని తేలింది. ఫర్టిలైజర్ దగ్గర కొన్న మందు (ఇసుక) ను అనంతపురంలో వ్యవసాయ శాఖ క్షేత్రానికి పరీక్ష కోసం తీసుకువచ్చి ల్యాబ్ టెస్టింగ్ కు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఇవ్వడం జరిగింది.





### ల్యాబ్ టెస్టింగ్ చేసి రైతులకు అందజేస్తాం

గ్రోమోర్ మందులు ల్యాబ్ టెస్టింగ్ కు అధికారులకు ఇవ్వడం జరిగింది. రైతుల నుంచి గ్రోమోర్ సంచును పరీక్ష చేసి రిపోర్టులను రైతులకే అందజేస్తామని తెలిపారు. టెస్టింగ్ సమయం దాదాపు రెండు వారాల లోపు ఉండొచ్చని అధికారులు తెలిపారు. గ్రోమోర్ కు బదులు ఇసుక ఉండడంతో రైతులు అది నిజమైన గ్రోమోర్ కాదు మొత్తం ఇసుకే ఉండడంతో ... కేవలం ఇసుకను మాత్రమే పరీక్ష చేయడానికి రెండు వారాల లోపు సమయం పడుతుందని అధికారులు తెలియజేయడంతో రైతులు వాపోయారు. కళ్ళముందే ఇది సరైన గ్రోమోర్ మందు కాదు గ్రోమోర్ తో ఉన్న ఇసుకను అధికారులు కళ్ళకు రైతులు చూపిస్తున్న కూడా అధికారులలో చలనం లేకపోవడం .... ల్యాబ్ టెస్టింగ్ అధికారులు ఫర్టిలైజర్ నిర్వాహకులకు సమాచారం ఇవ్వడంతో రైతులు వచ్చిన అరగంటకే వ్యవసాయ అధికారులతో వారు కలిసి మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### ఎట్టి పరిస్థితుల్లోనూ ఉన్నది ఉన్నట్లుగా చేయండి

ల్యాబ్ టెస్టింగ్ అధికారులు ఉన్నది ఉన్నట్లుగా టెస్టింగ్ చేయాలని రైతులు కోరారు. గ్రోమోర్ సంచులు నాణ్యతగా ఉన్నప్పటికీ ఏ అనుమానం రైతులకు రాకుండా వాటిని డిజైన్ చేసి వాటిలో ఇసుకతో ఉన్న గ్రోమోర్ ను సంచులలో నింపి కంపెనీ సీల్ చేశారు. అందులో భాగంగా రైతులు ఎంతో ఆశగా తమ పంట పొలాలను కాపాడుకోవాలని ఉద్దేశంతో ఫర్టిలైజర్ లలో కావలసిన మందులను కొనడం జరుగుతుంది. ఇదే అదునుగా భావించి ఫర్టిలైజర్ నిర్వాహకులు నకిలీ సంచులను ఏర్పాటు చేసి వాటిలో గ్రోమోర్ కు బదులు గ్రోమోర్ ఉన్నట్లు మొత్తం ఇసుకనే నింపి రైతులకు అందజేయడం గమనార్హం.

### బ్రాండ్ల పేరుతో నకిలీ మందులు

అనంతపురంలో బ్రాండ్ల పేరుతో ఉన్న సంచులను డూప్లికేట్ సంచులను తయారుచేసి వాటిలో గ్రోమోర్ మందు నింపాల్సి ఉండగా... మొత్తం ఇసుకే నింపి ఇదే గ్రోమోర్ అని, నకిలీ గ్రోమోర్ సంచులను ఫర్టిలైజర్ నిర్వాహకులు రైతులకు కట్టబెడుతున్నారు. రైతులు వాటిని తీసుకొని వెళ్లి పంట పొలాలలో చల్లుతారు. దీంతో చేసిన మోసం బయటకు కనపడదనే ఉద్దేశంతో ఫర్టిలైజర్ నిర్వాహకులు అనంతపురంలో నకిలీ గ్రోమోర్ దందా కొనసాగిస్తున్నారు. ఒక్కో సంచి 650 రూపాయల చొప్పున ఐదు సంచులకు గాను 3250 రూపాయలను రైతులు వెచ్చించి, వీటి ద్వారా తమ పంటలను కాపాడుకుంటామనే ఆలోచనలో రైతులు ఉండడాన్ని గమనించిన ఫర్టిలైజర్ నిర్వాహకులు ఇదే అదునుగా... భావించి. సంచులలో గ్రోమోర్ మందుకు బదులు మొత్తం ఇసుక నే నింపి కేజీల చొప్పున రైతులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అంటే వివిధ ప్రాంతాల నుంచి ఫర్టిలైజర్ కు రోజులో దాదాపు పదుల సంఖ్యలో రైతులు వచ్చి తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగి స్తుంటారు. ఇదే అదునుగా ఫర్టిలైజర్ నిర్వాహకులు రైతులను మోసం చేస్తే సొమ్ము చేసుకోవచ్చనే దురు ద్దేశంతో... నకిలీ గ్రోమోర్ ఇసుక సంచులను వ్యాపారంగా మలుచుకున్నారు. దీంతో రోజుకు 100 ప్యాకెట్ల చొప్పున ఫర్టిలైజర్ నిర్వాహకులు అమ్మితే వాటి ద్వారా మొత్తం రూ. 65000 ను అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు.

### నకిలీ గ్రోమోర్ దందాకు బ్రేకులు పడేనా...

అనంతపురం జిల్లాలో నకిలీ గ్రోమోర్ బయటపడడంతో ఒక్కసారిగా జిల్లాలో రైతాంగం ఉలిక్కిపాటుకు గురైంది. ఫర్టిలైజర్ లను నమ్మి రైతులు తమ పంట పొలాలకు తీసుకెళుతున్న ఫర్టిలైజర్ మందులు ఒరిజినలా.. నకిలీ దా... అనే అనుమానం రాకుండా గ్రోమోర్ ఒరిజినల్ సంచులలో నకిలీ గ్రోమోర్ ఇసుకను అమ్మి వేలకు వేలు రైతుల నుంచి దండుకుంటున్నా కూడా.. వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రైతులు నష్టపోయి పలుచోట్ల ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు తెలిసినవే... వ్యవసాయశాఖ అధికార యంత్రాంగం ఫర్టిలైజర్ నిర్వాహకులు నాణ్యమైన ఎరువులు మందులు రైతులకు అందజేస్తున్నారా లేదా అని తనిఖీలు చేయకుండా... మామూళ్ల పర్వంలో పబ్బం గడుపుకుంటున్నారు... కొందరు అధికారులు మామూళ్ల మత్తుకు అలవాటు పడి అందులోనే మునిగితేలుతున్నారు. దీంతో జిల్లా రైతాంగం కుంటుబడడమే కాక... వ్యవ సాయమే వద్దు రామచంద్రా... అని జిల్లాలో రైతులు బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులు వేల రూపాయలు వెచ్చించి మందులు కొనడంతో ఫర్టిలైజర్ నిర్వాహకులకు నకిలీ మందుల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా మారింది. దీంతో అనంతపురం పాతూరులో మన గ్రోమోర్, కోరమండల్ కంపెనీ ద్వారా దందా కొనసాగిస్తున్నారు.

### వ్యవసాయ సంచాలకులు మొద్దు నిద్ర వీడరా

జిల్లాలోని రైతాంగం నష్టపోయి రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అంటే దానికి వ్యవసాయ అధికారులే ముఖ్య కారణమని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అనంత పురంలో పాతూరు సమీపంలో ఉన్న మన గ్రోమోర్, కోర మాండల్ కంపెనీలలో నకిలీ మందులు రైతులకు అమ్మి, రోజుకు లక్షల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫర్టిలైజర్ లను తనిఖీలు చేయాల్సిన అధికారులు తమకు ఏమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వీటిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి మన గ్రోమోర్, కోరమండల్ ఫర్టిలైజర్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వాపో తున్నారు. వ్యవసాయ శాఖ సంచాలకులు వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే...




# ఘనంగా సర్దార్150 ఏకతా పాదయాత్ర

## జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుంచి సర్దార్ 150 ఐక్యత మార్చ్ పాదయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, భారత తొలి హెూమ్ మంత్రి భారతదేశాన్ని ఒక్కు సంకల్పంతో ఐక్యం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఐక్యత ర్యాలీని నిర్వహించమన్నారు. భారతదేశ సివిల్ సర్వెంట్లకు విశేష కృషి చేశారని, ఆయన చేసిన కృషి సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. 565 సంస్థానాలను ఏకం చేసి దేశ ముక్కలు కాకుండా ఐక్యంగా ఉండేలా కృషి చేశారని తెలిపారు. ఆయన సూచించిన అడుగుజాడలో యువత పయనించి వికసిత్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ కోసం 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారతదేశాన్ని నిలపడంలో ప్రతి ఒక్క యువత కృషి చేయాలన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం కనుక ప్రతి ఒక్క యువత దేశ భవిష్యత్తును తమ భుజస్కందాలపై వేసుకొని దేశభక్తి , మన దేశం మన గర్వం అనే నినాదంతో ప్రజలలో దేశభక్తిని కలిగించా లన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మై భారత్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకుని భారత ప్రభుత్వం ద్వారా జరిగే కార్యక్రమాలలో యువత ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఈ



ర్యాలీలో విద్యార్థులు పాల్గొని ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ కోర్ట్ రోడ్డు మీదుగా తిరిగి ఆర్ట్స్ కాలేజ్ కు జాతీయ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాసులు, అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి. పద్మశ్రీ, సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సెల్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి,మై భారత్ కమిటీ మెంబర్ అశోక్ రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బి. జీవన్ కుమార్,ఆంజనేయులు, జయమారుతి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సుంకర రమేష్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ నాయక్, అజేష్ యాదవ్,వి. గోపి, కృతిక, షర్మిల, మల్లేశ్వరి మరియు అధ్యాపకులు, విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగరాదు

## టీనేజ్ ప్రెగ్నెన్సీలు రాకుండా చూసుకోవాలి

## అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి -జిల్లా కలెక్టర్ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బాల్య వివాహ నిరోధక సమన్వయ కమిటీ, మిషన్ శక్తి జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, మానభంగం, ఉమెన్ ట్రాఫికింగ్, గృహ హింస, వేధింపుల కేసులకు సంబంధించి వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్సి), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, (సిడబ్ల్యుసి), పోలీస్ వారు కలిసికట్టుగా పనిచేయాలని, అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. పోలీసు వారి వద్దకు వచ్చిన కేసులని వన్ స్టాప్ సెంటర్ వారికి తెలియాలని, వన్ స్టాప్ సెంటర్ వారు సిడబ్ల్యుసి వారికి తెలపాలని, వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, పోలీస్ వారి రిపోర్టు ఒకే లాగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, మానభంగం, ఉమెన్ ట్రాఫికింగ్, గృహ హింస, తదితర కేసులకు సంబంధించి ఎంత మంది బాధితులకు పరిహారం అందజేశారు, ఇంకా ఎంతమందికి ఇవ్వలేదు అనేది చూసుకుని, బాధితులకు పరిహారం అందించేందుకు అవసరమైన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, ఇందులో ఎలాంటి పెండింగ్ ఉండడానికి వీలులేదని, సత్వరంగా బాధితులకు పరిహారం అందించేలా చూడాలన్నారు. బాల్య వివాహాలపై సచివాలయ వారిగా ఏఎన్ఎంలు, అంగన్వాడి వర్కర్లకు అవగాహన కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా అందరికీ శిక్షణ ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలపై అన్ని గ్రామాల్లో స్లోగన్స్, పెయింటింగ్స్ వేశారా అనేది ఫోటోగ్రాఫ్ ప్రూఫ్ తో వివరాలు అందించాలని జడ్పి అధికారులను ఆదేశించారు. ప్రతినెల నిర్వహించే గ్రామ, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు రాకుండా చూసుకోవాలని, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో చైల్డ్ లైన్ నంబర్లు ప్రదర్శించాలన్నారు. పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలు 10 రోజులపాటు పాఠశాలకు రాకపోతే అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు వారి ఇంటికి వెళ్లి ఎందుకు రాలేదనేది తెలుసుకుని బాల్య వివాహం జరుగుతుందా అనేది ట్రాక్ చేయాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ల ద్వారా పది రోజులపాటు చిన్నారులు పాఠశాలకు రాకపోతే మెయిల్ ద్వారా ఆ చిన్నారి పేరు, పాఠశాల, సచివాలయం, మండలం వివరాలు ఐసిడిఎస్




పిడికి వెళ్లేలా చూడాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వివరాలు ఇవ్వాలన్నారు. అలా వచ్చిన వివరాల్లో ఒక్క బాల్య వివాహం జరిగినా చర్యలు తప్పవని, ఈ విషయమై అంగన్వాడీ వర్కర్లకు, సూపర్వైజర్లకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రతినెలా పిడి మానిటర్ చేయాలన్నారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 13 బాల్య వివాహాలు నమోదు కాగా, నమోదైన ప్రతి కేసులోనూ బైటాండోవర్స్ చేయించాలని, 2 నుంచి 5 లక్షల వరకు జరిమానా వసూలు చేయించాలన్నారు. అన్ని కేసుల్లోనూ బైటాండోవర్స్ జరగాలని, డిసిపిఓ దీనిని మానిటర్ చేయాలన్నారు. కింది స్థాయిలో అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, బాల్య వివాహం, టీనేజ్ ప్రెగ్నెన్సీకి సంబంధించి ఎలాంటి కేసు నమోదైన వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడెక్కడ బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు నమోదు అవుతున్నాయో అక్కడ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ అథారిటీ సర్వీస్ సెక్రటరీ ఎస్. రాజశేఖర్, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిపిఓ మంజునాథ్, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిస్ట్రిక్ మిషన్ వాత్సల్య %c% మిషన్ శక్తి కోఆర్డినేటర్ శ్రీదేవి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సిడీపీఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



# మైనారిటీలకు ఉచిత 'టెట్" కోచింగ్

**ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ కు ఏర్పాట్లు -మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించబోయే టెట్ పరీక్షకు హాజరయ్యే మైనారిటీ యువతకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఏపీ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ అఫ్ మైనారిటీస్ (సిఈడియం) ద్వారా మైనారిటీలకు ఉచిత కోచింగ్ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. విద్యా శాఖ ఈ ఏడాది డిసెంబర్ 10 న టెట్ పరీక్ష నిర్వహిస్తుందన్నారు.టెట్ పరీక్షలకు నవంబర్ మొదటి వారం చివరి నుండి మైనారిటీ యువతకు ఉచితంగా కోచింగ్ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.టెట్ పరీక్ష కోసం కోచింగ్ ను ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ ద్వారా అందిస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని మైనారిటీ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.పూర్తి వివరాల కోసం సిఈడియం వెబ్ సైట్ **www.apcedmmwd.org** ద్వారా టెట్ పరీక్షకు సన్నద్ధమయ్యే మైనారిటీ యువత తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.మరింత సమాచారం కోసం సిఈడియం కార్యాలయం, భవానీపురం, విజయవాడ - 5200012 కు లేదాఫోన్ నంబర్లు 0866-29705677386789966 కు సంప్రదించవచ్చని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# ఏపీ ఎస్ బి సి ఎల్, ఐ ఎం ఎఫ్ ఎల్ డిపోను తనిఖీ చేసిన జెసి



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఏపీ ఎస్ బి సి ఎల్ మరియు ఐ ఎం ఎఫ్ ఎల్ డిపోను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్... డిపోలో ఉన్న ఐ ఎం ఎఫ్ ఎల్ మరియు బీర్ స్టాక్ యొక్క ప్లాట్లను క్షుణ్ణంగా పరిశీలించి స్టాక్ యొక్క ఓపెనింగ్ బ్యాలెన్స్ చెక్ చేయడం జరిగింది.

డిపో లో ఉన్న రికార్డులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే డిపో సేల్స్, ఏపీ సురక్ష యాప్, గురించి డిపో మేనేజర్ నాగేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో పరిసరాలను కలియతిరిగి ఐ ఎం ఎల్ మరియు బీర్ లోడింగ్ అన్ లోడింగ్ కేసులకు సంబంధించి అక్కడి సిబ్బందికి పలు అంశాలు తెలియజేసి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దేశ రక్షణ ,సమాజ శ్రేయస్సు కొరకు ప్రాణాలు అర్పించిన

# పోలీసుల త్యాగాలను మరువలేం

**నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహణ -జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షరాన్**







**నంద్యాల క్రైం, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించేందుకు జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 తేదీన విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకునేందుకు ఈ క్యాండిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం విధి నిర్వహణలో 166 మంది పోలీసులు అమరులయ్యారని తెలిపారు. అదేవిధంగా ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉదయం సమైక్యత పరుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి భారతీయుడు ముందుగా దేశం, దేశ సమగ్రత, సౌభ్రాతృత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మన దేశంలో విభిన్న సంస్కృతులు ,జాతులు, కులాలు, మతాలు ఉన్న మనమందరం భారతీయులం అనేది మరిచిపోకూడదు. దేశ రక్షణ, సమగ్రత, కొరకు సువిశాల భారతదేశాన్ని ఏకతాటిపై నడిపిన సర్దార్ వల్లభాయ్ పటేల్ మనందరికీ స్ఫూర్తిదాయకమని తెలియజేశారు.

# బస్సు ప్రమాదంలో గాయపడిన గుణ సాయిని పరామర్శించిన కలెక్టర్

**వైద్యుల సూచనలు తెలుసుకున్న కలెక్టర్ డా. ఏ. సిరి - త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 31)**

ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుణ సాయిని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి శుక్రవారం రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ యూనిట్‌లో పరామర్శించారు. గాయపడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు.వైద్యులు గుణ సాయి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని, ప్రస్తుతం ఆయన పరిస్థితి స్థిరంగా ఉందని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ గారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. గాయపడిన బాధితుడికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు సమకూర్చాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు.ప్రమాదంలో గాయపడిన వారిని ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని, అవసరమైన చోట వైద్య సేవల్లో ఎటువంటి లోటు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. గుణ సాయి త్వరగా కోలుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి.

**పడిపోయిన పంట పొలాలను పరిశీలించిన మాల మహానాడు జె ఏ సీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి .**





**నంద్యాల, అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్):-** అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రాంతాల్లో మాల మహానాడు రాష్ట్ర జె ఏ సీ కార్యదర్శి దస్తగిరి బృందం పర్యటించి నష్టపోయిన పంటల వివరాలు నాయకులు రైతులను అడిగి తెలుసుకున్నారు.శుక్రవారం వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఈ బృందం విస్తృత పర్యటన చేపట్టారు.నంద్యాల, పాణ్యం, గోస్పాడు మండలాల్లో కానాల, తొగర్చేడు, పుసలూరు, మిట్నాల, తెల్లపురి, పసురపాడు, గోస్పాడు తదితర గ్రామాల్లో పర్యటించిన నాయకులతో రైతులు తమ బాధలను చెప్పుకున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన పంట పండిస్తే తీరా పంట చేతికి వచ్చే దశలో అకాల తుఫాన్ లు వచ్చి అపార నష్టాన్ని మిగిలించిందని, పెట్టుబడి కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు తమ ఆవేదనను నాయకుల ముందు వెళ్లగక్కారు. పాలకులు తమను ఆదుకుంటారని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నామని నాయకులతో అన్నారు. ఒక ఎకరాకు 35 వేల నుండి 40 వేల వరకు పెట్టుబడి పెట్టామని, 18 బస్తాల వరి ధాన్యం కౌలుకు తీసుకున్నామని, తీరా పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షం వల్ల పంట అంతా నేలపాలై మోకాళ్ళ లోతు పొలాల్లోనీళ్లు పారుతున్నాయని రైతులు తమ ఆవేదనను వెళ్లగక్కారు. పొలాల్లో మొక్కజొన్న పంట నేల పాలు కావడమే కాకుండా పోసిన తర్వాత కల్లాలలో కూడా తడిసిపోయి, రంగు మారి, మొలకెత్తి మొక్కజొన్న పంట నష్టపోయామని, మిరప పంటలో నీళ్ల అధికమై చనిపోతున్నాయని, ఈ మధ్యనే విత్తనంవేసిన పప్పు శనగ, జొన్న పంటలు మొలక దశలోనే నీళ్లు నిలబడి చనిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయామని నాయకుల ముందు వాపోయారు.

**అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి...**

ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర జె ఏ సీ కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఖరీఫ్ సీజన్లో వేసిన మొక్కజొన్న ,వరి, మిరప, పత్తి పంటలు పూర్తిగా చేతికి వచ్చే దశలో నష్టపోవడం వల్ల రైతులందరికీ తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అన్ని గ్రామాల్లో పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు నలభై వేల రూపాయలు నష్టపరిహారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంటల బీమా వర్తింపు చేయాలని,కౌలు రైతులందరికీ కూడా నష్టపరిహారం, బీమా వర్తింపజేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వర్షానికి తడిసి, మొలకెత్తి నష్టపోయిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతంత మాత్రం ఉన్న పంటల ఉత్పత్తులను తక్షణమే కొనుగోలు చేయడానికి అన్ని మండల కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు చేసి, రైతుల వద్ద ఉన్న మొత్తం పంటలను అన్నింటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగానికి న్యాయం చేయాలని వారు కోరారు. అలాగే తెల్లపురి వద్ద గత మూడు రోజుల నుండి కుందూ నది బ్రిడ్జి పైన నీళ్లు పారుతుండడంతో రాకపోకలు ఆగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, కుందూ నది కి ఇరువైపులా ఉన్న గ్రామాల్లో పంట పొలాలన్నీ తీవ్రంగా నష్టపోయారని, రాబోయే రోజుల్లో నైనా కుందూ పరివాహ ప్రాంతా రైతులకు శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని, తెల్లపురి వద్ద కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నంద్యాల జిల్లా అధ్యక్షుడు బండి దేవాంతకుడు, రాయలసీమ అధ్యక్షులు మద్దిలేటి, మాలమానాడు నంద్యాల మండల యువజన అధ్యక్షులు దేవదాస్ తదితర మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న కౌన్సిల్ సమావేశం

**-టీడీపీ కార్యాలయానికి స్థలం కేటాయింపుపై తీవ్ర వాగ్వివాదం -మున్సిపాలిటీ మీ జాగీరు కాదు- కండే శ్యామ్**

**నంద్యాల అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్) :**

నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం రసభసాగా మారింది. టీడీపీ కార్యాలయానికి స్థలం కేటాయింపుపై అధికార ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. కౌన్సిల్ సమావేశం సాక్షిగా అధికార ప్రతిపక్షాలు ఆరోపణలు, ప్రత్యారోపణలతో భగ్గుమంది. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా అధ్యక్షతన శుక్రవారం కమిషనర్ శేషన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ప్రారంభం నుంచి అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం చెలరేగింది. టీడీపీ కార్యాలయ స్థల కేటాయింపు అంశం చదువుతుండగానే వైసీపీ కౌన్సిలర్లు లేచి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే చైర్ పర్సన్ ఆ అంశాన్ని రద్దు చేస్తున్నానని ప్రకటించారు. దీనిపై టీడీపీ కౌన్సిలర్లు మండి పడ్డారు. అధికార పార్టీకి స్థలం కేటాయించకపోవడం అన్యాయమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ నుంచి టీడీపీ వాకౌట్ చేసింది. అనంతరం సభను నిర్వహించారు. అజెండాలోని 31 అంశాలలో 30 అంశాలు ఆమోదం పొందాయి. వైసీపీ కౌన్సిలర్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా మేము కోరిన పనులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



చైర్ పర్సన్ మాబున్నిసా స్పందించాలని అధికారులను కోరారు. కమిషనర్ శేషన్న మాట్లాడుతూ మున్సిపాలిటిలో రూ. కోటి మాత్రమే ఉందని, రూ. 4కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయన్నారు. వడ్డీలు, కంతులు చెల్లించడానికే వచ్చే ఆదాయం సరిపోతుందని వివరించారు. మున్సిపాలిటి ఆదాయం పెంచేందుకు సభ్యులు సహకరించాలని కోరారు. మాబున్ని సా మాట్లాడుతూ భూమి పూజ చేసిన పనులు ప్రారంభించాలని ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యాలయం ఆవరణంలో టీడీపీ కౌన్సిలర్లు శ్యామ్ సుందర్ లాల్, మహబూబ్ వలి, శ్రీదేవిలు మాట్లాడుతూ కౌన్సిల్లో అధికారం ఉందని, వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ అంశాలకు అడ్డు పడుతున్నారని మున్సిపాలిటీ మీ జాగీరు కాదని ధ్వజమెత్తారు. రెండేళ్ళ క్రితం వైసీపీ కార్యాలయానికి స్థలం కేటాయించుకొని టీడీపీ కార్యాలయానికి కార్యాలయం కేటాయించమంటే మూడు సమావేశాల్లో వాయిదా వేయడం సమంజసం కాదన్నారు. చివరకు చైర్ పర్సన్ టీడీపీ కౌన్సిలర్లను సభ నుంచి బయటకు వెళ్ళాలని చెప్పడం అధికార దాహానికి నిదర్శనమన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ను కలుస్తామన్నారు. వైసీపీ కార్యాలయానికి వివిల్టిని సాకుగా చూపించి వరుసగామూడు సమావేశాల్లో టీడీపీ కార్యాలయానికి స్థలం కేటాయింపు అంశాన్ని వాయిదా వేస్తూ వస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అప్పటి అధికార వైసీపీకి బుద్ధి చెప్పినా ఇంకా వారిలో మార్పు రాలేదన్నారు. అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తించాలని కోరారు.

రాబోయే రోజుల్లో కార్యాలయానికి స్థలం కేటాయింపుపై కోసం మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొని వెళ్ళి కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు. కౌన్సిల్సమావేశంలో ఎంఇ గుర్రప్ప యాదవ్, డిఇలు నాగభూషణ్ రెడ్డి, పవన్కుమార్, మురళీధర్, శివ ప్రసాద్ రెడ్డి, వెంకటరెడ్డి, యుగంధర్ తదిరులు పాల్గొన్నారు.

# హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులకు న్యాయం చేస్తాం

**బాధితులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** దొర్నిపాడు మండలంలో "హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్" పేరుతో పనిచేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులతో కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "హెల్త్ అండ్ వెల్త్" అనే సంస్థ "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో ఉద్యోగాలివ్వాలన్న నెపంతో సుమారు 850 మంది బాధితుల నుండి ఒక్కొక్కరి వద్ద 3.6 లక్షల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఒక్కొక్కరు నెలకు అరగంట పని చేస్తే రూ.40 వేల జీతం ఇస్తామని చెప్పి చాలామందిని నమ్మబలికారని చెప్పారు. దీంతో బాధితులు ఇంట్లోని బంగారం, ఇళ్లు, ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈనెల జీతాలు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. బాధితులు ఇప్పటివరకు సంస్థ నుండి ఎటువంటి అగ్రిమెంట్ లేదా లిఖిత పూర్వక ఒప్పందం తీసుకోలేదని.... వారు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని పోలీసులు డాక్యుమెంటేషన్, దర్యాప్తు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తే త్వరితగతిన న్యాయం చేస్తామన్నారు. అలాగే, పోలీస్ శాఖ ఇప్పటికే హెల్త్ అండ్ వెల్త్ సంస్థ బ్యాంకు ఖాతాలు, ఆస్తుల




వివరాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో ఉందని, వీటి ద్వారా డబ్బు ప్రవాహంపై లోతైన విచారణ జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. బాధితులు ఎటువంటి ధర్నాలు, గందరగోళాలు చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలి" అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఈనెల 14వ తేదీన అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయిన అనంతరం చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత వివరాలు, సాక్ష్యాలు, బ్యాంక్ రసీదులు వంటి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే, విచారణ మరింత సులభతరం అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఇప్పటికే సంస్థ నిర్వాహకుల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని తెలిపారు. అవసరమైన ఆధారాలు సేకరించిన తర్వాత, ఆస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం, తద్వారా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ స్పష్టం చేశారు. కేసు చట్టపరమైన దశల్లోకి వెళ్ళిన తర్వాత మొత్తం ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుండి మూడు నెలల సమయం పట్టవచ్చని తెలిపారు. బాధితులు ఎటువంటి ఆందోళన గానీ, అశాంతి గానీ చెందకుండా పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తే, తప్పకుండా త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రాయికల్ మండలంలో మొంథా తుఫాన్ వల్లా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...

### -రాయికల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి డిమాండ్

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలము లో మొంత తుపాన్ వల్ల నష్టపోయినా రైతులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అదుకోవాలి అని రాయికల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి డిమాండ్ చేశారు తను మాట్లాడుతూఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట మొత్తం నెలవారీ నీటిపాలైందని వారం రోజులు అయితే పంట చేతికి వస్తుందని ఆశపడ్డ రైతులకు నిరాశ మిగిలిందని కేవలం రాయికల్ పట్టణంలోనే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వం వెను వెంటనే యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి 40000 చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని కోరారుఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం పై చిత్తశుద్ధి లేకనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయడం లేదని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల



సమయంలో ఇచ్చినటువంటి రైతు డిక్లరేషన్ హామీకి అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్నికూడా తీసుకురాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారుఈ



కార్యక్రమంలో బీజేపి పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లే నర్సయ్య, సింగని సతీష్, ఎల్లాగౌడ్, కార్యదర్శి చంద రమేష్, క్కెరం సుదర్శన్. మచ్చ శంకర్ ఐటీ సెల్ కన్వీనర్ కట్కం కిషోర్ పాల్గొన్నారు.

# రామాజీపేటలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**రాయికల్ పట్టణం అక్టోబర్ 31,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సర్దార్ వల్లభబై పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసిన బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఆకుల మహేష్ తర్వాత మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని తెలంగాణను భారత ప్రభుత్వం కలపడానికి ఎనలేని కృషిచేసి నా ఉక్కుమనిషి మన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని గుర్తు చేశారు



కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్ గారు మరియు పటేల్ యూత్ అధ్యక్షులు కోల రాజుగారు ముఖ్య అతిథులు భారతీయ కిసాన్ సంఘ ఉమ్మడి జిల్లా రావుల లింగారెడ్డి గారు మరియు విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ కాయతి గంగాధర్ గారు భూత అధ్యక్షులు ఎనుగంటి నాగరాజు గారు మరియు సీనియర్ నాయకులు రాజశేఖర్ రవిరాజ్ ఎనిగంటి శంకర్ భూమేష్ రమేష్ భేతి మల్లారెడ్డి గణేష్ నాగిరెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ లో ఇందిరాగాంధీ వర్ధంతివేడుకలు...

### -దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)**భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని బ్లాక్ కాంగ్రెస్,పట్టణ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి,మ్యాకల రమేష్ అన్నారు రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పట్టణ,మండల,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. నిరుపేదల కోసం రోటి.. కప్ డా...మకాన్ అనే నినాదంతో జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారని దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అని అన్నారు.దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు తంగేళ్ల రమేష్, ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్,దాసరి గంగాధర్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,షకీర్,శ్రీకాంత్,కొమ్ముల ఆది రెడ్డి, మోబిన్,రాకేష్ నాయక్,భూమా గౌడ్,తలారి రాజేష్,మండ రమేష్, సుధాకర్ రెడ్డి, గోపాల్, రాజారెడ్డి,మసూద్, రాజేందర్,గుండేటి ఆనందం,అశోక్, బొద్దుల శివ,రాజేష్,సంతోష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.ఏ

# రామాజీపేటలో గోపాష్టమి ఉత్సవాలు



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)**
విశ్వహిందూ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల రామాజీపేట సీతారామ ఆలయంలో గోపాష్టమి దినోత్సవ సందర్భంగా పాష్టమి కార్యక్రమంలో రాయికల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల మహేష్ రామాలయ చైర్మన్ కోల రాజు ముఖ్య అతిథులు జిల్లా బికేస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రావుల లింగారెడ్డి విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ కాయితీ గంగాధర్ మరియు భక్తుల అయిన్లేని భీమ రెడ్డి ఇద్దాం స్వామిరెడ్డి ఎనుగంటి నాగరాజు ఇద్దాం గంగారెడ్డి మూడపెల్లి రమేష్ మరియు భక్తులు మాతలు పాల్గొనడం జరిగింది

# రాయికల్ లో నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి

### -లయన్ డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ రమేష్



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్ డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ ఎనుగుర్తి రమేష్ అన్నారు రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న నవంబర్ మాసంలో డయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి డయాబెటిక్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్, కొమ్ముల ఆది రెడ్డి,కటకం కళ్యాణ్,ఎలిగేటి అనిల్, పారిపెల్లి శ్రీనివాస్,ఎర్ర సుమన్, తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్లో పోలీస్ అమరవీరుల సంస్మ రాన దినోత్సవం లో త్రీ కెరన్



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)** భారతదేశ మొట్టమొదటి హోం శాఖ మంత్రి ఉప ప్రధాని ఉప్పుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ పోలీస్ శాఖ, రాయికల్ పట్టణ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరు గంటలకు త్రీ కే రన్ నిర్వహించడం జరిగిందిశివాజీ విగ్రహం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీ చౌక్ ఓల్డ్ బస్టాండ్ నుండి తిరిగి శివాజీ విగ్రహం వరకు త్రీ కే రన్ నిర్వహించడం జరిగింది అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నినాదాలతో సాగిన ఈ ర్యాలీ రాయికల్ పట్టణ ప్రజలను ఉత్తేజితలను చేసింది దీనిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశభక్తిని మరియు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు దీనిలో రాయికల్ ఏఎస్ఐ దేవేందట్ ఆధ్వర్యంలో పోలీసులు తిరుపతి క్రాంతి కుమార్ అశోక్ గౌడ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగుని భూమా గౌడ్ ప్రధాన కార్యదర్శి పొన్నం రమేష్ అసోసియేషన్ సభ్యులు ముక్కెర శేఖర్ ఇల్లెందుల శ్రీనివాస్ వేణు రవీందర్ సత్యనారాయణ రత్నాకర్ రమేష్ కౌన్సిలర్లు శ్రీధర్ మహేష్ దాదాపుగా 40 కి పైగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ 02 కే రన్'








**కోరుట్ల టౌన్, అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150,వ జన్మదిన సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు స్టాచ్యూ ఆఫ్ యూనిటీ, ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుంటూ శుక్రవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రన్ ఫర్ యూనిటీ 02 కే రన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ హాజరయ్యారు. కోరుట్ల పట్టణంలోని మురళీకృష్ణ ఆలయం వద్ద నుండి 02 కే రన్ ప్రారంభమై, స్థానిక నంది చౌరస్తా వరకు కొనసాగింది. 02 కే రన్ లో సుమారు 120 మంది టీఎస్ఆర్ డబ్ల్యూఎస్ విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై చిరంజీవి, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి

### యువజన సంఘం అధ్యక్షులు రాంజి చవాన్



**బషీరాబాద్ అక్టోబర్ 31(ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మండల పరిధిలోని కొత్లపూర్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు అనుగుణంగా సరిపడ అధ్యాపకులు లేనందున విద్యార్థులకు సరైన విద్య బోధన అందడం లేదని వాపోయారు. పాఠశాలకు ప్రధానంగా కాంపోట్ వాల్, (ప్రహరీ గోడ ) గేటు సౌకర్యం లేదు ,తద్వారా విద్యార్థులు , ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొనియాడారు. పాఠశాలకు గేటు సౌకర్యం లేకపోవడంతో మగ జీవులు పాఠశాల లేని సమయంలో హానిని కలిగిస్తున్నాయి, ముఖ్యంగా పాఠశాల ఆవరణం రోడ్డుకు సమీపంలో ఉండడంతో విద్యార్థులకు రక్షణ కరువైనది .కనక మండల అధికారులు స్పందించి, పాఠశాలను తనిఖీ చేసి తగు సమస్యలను గమనించి, మీ ద్వారా పభుత్వంన్నీ విన్నపించి కాంపోట్ వాల్ మరియు గేటు సౌకర్యం నిర్మాణం అయ్యేలా కృషి చేస్తారని కోరుతున్నాము.

# టీటీడీ పరకామణి చోరీ కేసు పై హైకోర్టులో విచారణ

అమరావతి, **అక్టోబర్ 31,( రిపబ్లిక్ న్యూస్)**
టీటీడీ పరకామణి చోరీ కేసు పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యాయస్థానం నోటీసులు జారీ చేసిన వారిలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి, లీగల్ సర్వీసెస్ అథారిటి మెంబర్ సెక్రటరీ, తిరుపతి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీఐడీడీజీ, టీటీడీ ఈవో, సీవీఎస్ఓ, తిరుపతి వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ, పరకామణి అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి సతీష్ కుమార్, నిందితుడు పీవీ రవికుమార్ ఉన్నారు. అయితే తదుపరి విచారణని నవంబరు 17వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ ఇచ్చిన ఉత్తర్వుల చట్టబద్ధతను తేల్చే వ్యవహారాన్ని న్యాయమూర్తులు జస్టిస్ రఘునందనరావు, జస్టిస్ సుభేందులకు చీఫ్ జస్టిస్ అప్పగించారు. పరకామణి చోరీ కేసుపై రాజీ, ఇతర అంశాలపై తాను ఇచ్చిన ఉత్తర్వులను సీజే ముందు ఉంచాలని గతంలో సింగిల్ జడ్జ్ ఆదేశించిన విషయం తెలిసిందే.

# బెంగళూరు బేకరీ పై చర్యలు తీసుకోవాలి




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 31,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో గల బెంగళూరు బేకరీ, కేక్ హౌస్ లో కాలం చెల్లిన (ఎక్స్పైరీ) శీతల పానీయం విక్రయించిన ఘటన కలకలం రేపింది. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన హరికృష్ణ గౌడ్ రామాజీపేట లో శుభకార్యానికి వెళ్తూ బేకరీలో బి నేచురల్ మిక్స్ ఫ్రూట్ పానీయం కొనుగోలు చేశాడు. ఇంటికి చేరుకున్న తర్వాత పిల్లలకు తాగించారు. తదుపరి బంధువులు ఆ డబ్బాపై ఈ నెల 21వ తేదీకి ఎక్స్పైరీ అయిందని గమనించారు. కాలం చెల్లిన పానీయం తాగడంతో పిల్లలకు అనుకోని అనర్థం ఏదైనా జరిగితే ఎలా అని, హరికృష్ణ బంధువులతో కలిసి దుకాణానికి వెళ్లి యజమానిని ప్రశ్నించగా “కాలం చెల్లిన పానీయం మార్చి ఇస్తాను” అని సమాధానం ఇచ్చినట్లు బాధితుడు పేర్కొన్నాడు.
ఈ విషయమై బేకరీ యజమానిని వివరణ కోరగా తాను 2 నెలలుగా అనారోగ్యంతో ఉండడంతో బేకరీకి సరిగా రావడం లేదని,పిల్లలు చూడకుండా ఇచ్చారని తెలిపాడు. కాలం చెల్లిన మిక్స్ ఫ్రూట్ పానియం డబ్బాల విక్రయంపై మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ ఘటనపై సిబ్బందిని విచారణకు పంపామని,కాలం చెల్లిన పానీయాలు లేదా ఆహార పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న కోరుట్ల పోలీస్ అధికారులు



**కోరుట్ల టౌన్, అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)** గడిచిన అక్టోబర్ నెలలో కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వృత్తిరీత్యా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోరుట్ల ఎస్ఐ ఎం.చిరంజీవి, ఉమెన్ ఏఎస్సై రాజశ్రీ, పిసి రాజ్ కిరణ్ లు జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## మినిస్టర్ అధికారుల అండదండలతో ?

# అక్రమ మొరం దందా

**ఆందోల్ ప్రతినిధి అక్టోబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట పట్టణ చుట్టుపక్కల గ్రామాలైనటువంటి ఆందోల్ మాసన్ పల్లి గ్రామల నుంచి యదేచగా ప్రైవేట్ వెంచర్లకు అక్రమ మైనింగ్ మోరం దందాకు అధికారుల సహకారంతో రాత్రి పగలు తేడా లేకుండా రోజుకు లక్షల రూపాయలమొరం అమ్మకాల వ్యవధిలో స్థానికంగా ఉన్న ఆందోల్ నియోజకవర్గం చెందిన ఆందోల్ మండలం ఇద్దరి కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఈ యొక్క మొరం దందా జోరుగా నడుస్తా ఉన్న అధికారులు గానీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం ఎందుకంటే గత ప్రభుత్వంలో ఉన్న అనేకమార్లు పేపర్ స్టేట్మెంట్లు అధికారులకు కంప్లైంట్లు లు ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇవ్వడంలో స్థానికంగా అధికార ప్రతిపక్ష నాయకుల మధ్యలో ఇంతగా మొరం దందా నడుస్తున్న ప్రశ్నించకపోవడం పెద్ద ప్రశ్నార్థకంగా మారింది ఎందుకు అనేది ప్రజలకు అంచు తోచని ఆలోచన ఎందుకంటే మైనింగ్ మాఫియా నుంచి మొదలుపెడితే సంగారెడ్డి జిల్లా అధికారుల నుంచి అందోల్ మండలం ఉన్నత అధికారుల వరకు ఎంత ముడుపులు ముట్టాయి అనేది పెద్ద ప్రశ్నార్థకం స్థానికంగా ఉన్న అధికారులు వెంటనే స్పందించి మైనింగ్ మాఫియా పై చర్యలు చేపట్టే విధంగా కొనసాగాలని ప్రజల విజ్ఞప్తి



## సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడుతూ, ముందుకు పోవాలి




**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్31( రిపబ్లిక్ న్యూస్)**

భిన్నత్వంలో ఐక్యతకు ప్రతీకగా నిలవడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ధ్యాన్చన్ చౌరస్తా నుండి స్థానిక కలెక్టర్ కార్యాలయం వరకు రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూదేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడటానికి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం మంచి సందేశాన్ని ప్రజలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, భాషలు ఉన్నప్పటికీ పరస్పరం గౌరవం, సహకారంతో అన్ని వర్గాలు ఐక్యంగా జీవిస్తున్నాయని తెలిపారు. భారత యూనియన్‌లో ఉన్న అనేక సంస్థానాలు దేశంలో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాల వల్ల ఏర్పడ్డ ప్రజాస్వామ్య భారత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ దేశ ఐక్యత కోసం అఖండ కృషి చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారని తెలిపారు. నేటి యువత, విద్యార్థులు భారత గౌరవం, సమగ్రత, ఐక్యత గురించి తెలుసుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని పరామర్శించిన ఆందోల్ ఆందోల్ బి ఆర్ఎస్ నాయకులు

**ఆందోల్ ప్రతినిధి అక్టోబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**



కోకాపేటలో గల ఇంటిలోసిద్ది పేట ఎమ్మెల్యేతన్నీరు హరీష్ రావు తండ్రి అకాలమరణం చెందడం చాలా బాధాకరంగా భావిస్తూ వారు మాట్లాడుతూ మీరు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలకు ముందుండి నడిపిన నాయకుడిగా మీకున్న గౌరవం మీకున్న నమ్మకం మీ నాన్న యొక్క స్ఫూర్తిదాయకంగా భావిస్తూ మరి ఎంతో ముందుకు సాగాలని పరామర్శించిన వారిలో పరిపూర్ణ పాండు కమలమ్మ పాల్గొన్నారు

## భవానీ మాత ఉత్సవాన్ని విజయవంతం చేద్దాం

### యాలాల శ్రీ భావానీ మాత ఆలయ కమిటీ





**యాలాల అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా లోని యాలాల మండల కేంద్రం లో ఆదివారం జరిగే శ్రీ భావానీ మాత ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవంబర్ 2 వ తేదీన ఆదివారం జరిగే అమ్మ వారి ఉత్సవాలను అందరూ విజయవంతం చేయాలని అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు బోనాలు బయలుదేరుతాయని మరియు రాత్రి 8 గంటలకు శ్రీ భావానీ మాత ఊరేగింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. కావున గ్రామ ప్రజలు పిల్లలు పెద్దలు, మహిళలు, యువకులు అందరూ గ్రామస్తులు ఈ ఉత్సవాల్లో భక్తి భావం తో పాల్గొని శ్రీ భావానీ మాత ఉత్సవాలను మనందరం కలిసి విజయవంతం చేసుకుందామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## గంగమ్మ ఆలయంలో రాహుకాల అభిషేకం

**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 31 రిపబ్లిక్ న్యూస్**



శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే ఆలయంలో అమ్మవారికి వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు అనంతరం భక్తుల సమక్షంలో రాహుకాల సమయం నందు అభిషేకం చేశారు ఈ అభిషేకంలో పాల్గొన్న వారికి సకల సుఖాలు శుభాలు జరుగుతాయని వేద పండితులు అంటున్నారు ఈ సందర్భంగా అభిషేకానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం పాత కళ్యాణ్ కట్ట వద్ద అన్నప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 31 రిపబ్లిక్ న్యూస్** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలలో ఉపన్యాసం. వ్యాసరచన క్విజ్ పోటీలలో ఎంపికైన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి పోటీలను ఇన్చార్జి ఎంఈఓ నటరాజ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు . నియోజకవర్గస్థాయి పోటీలలో చౌడేపల్లి మండలం మద్రిమాకులపల్లి గ్రామంజిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జీ. పూజ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇంచార్జ్ ఎంఈఓ నటరాజ్ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ఓ ప్రకటనలో తెలిపారు .రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థిని జి పూజ,ను ఉపాధ్యాయులు అభినందించారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**

బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

శుక్రవారం శివ్వంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా





మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు.

అనంతరం %ణబొ% హేమ భార్గవి మాట్లాడుతూ గ్రామాలు తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు.

ఈ సందర్భంగా %ఔణజఔ%, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి, ఐకెపి, అంగన్వాడి, ఆశ, పంచాయతీ సెక్రటేరియట్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ ను ఆదర్శంగా తీసుకోవాలి

### యాలాల ఎస్ ఐ విఠల్ రెడ్డి

#### యాలాల మండల కేంద్రం లో రన్ ఫర్ యూనిటీ



**యాలాల అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)**

వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లో రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా యూనిటీ ఫర్ రన్ లో భాగంగా 2కె రన్ జరిగింది . ఎక్తా దివస్ మన దేశ మొదటి హెూం శాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా జరుపుకున్నారు. ఈ రన్ ఫర్ యూనిటీ లో భాగంగా పోలీసులు, యువకులు, విద్యార్థులు పోలీస్ స్టేషన్ నుండి సంగేమ్ ఖుర్దు గేటు వరకు 2 కె రన్ నిర్వహించారు. ఈ 2 కె రన్ కు యాలాల ఎస్సై విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది . పోలీసు శాఖ తరపున విద్యార్థులతో కలిసి సర్దార్ పటేల్ ను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై విట్టల్ రెడ్డి మాట్లాడుతూ.. పటేల్ సర్దార్ వల్లభాయ్

కృషి ఫలితముగా ఈ దేశం ఇంత ఐక్యంగా బలంగా ఉన్నదని ఈ దేశంలో అందరూ కలిసి ఉండాల్సిన ఆవశ్యకతను వారి జీవితం ద్వారా మనం తెలుసుకుంటామని, ముఖ్యంగా మన యువకులు మంచి చదివులు చదివి ఈ దేశం అభివృద్ధి లో భాగం కావాలని మనందరం సర్దార్ పటేల్ ను ఆదర్శంగా తీసుకొని మంచి పౌరులుగా తయారు కావాలని సూచించారు. వారి 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ అదేవిధంగా సర్దార్ పటేల్ కృషి ఫలితంగా తెలంగాణ భారత దేశంలో కలిసిందని గుర్తు చేశారు . ఆపరేషన్ పోలో ద్వారా ఏవిధంగా మన హైదరాబాద్ సంస్థానం కు ఎలా స్వాతంత్ర్యం లభించిందో తెలిపాడు. అదేవిధంగా ఏ ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత దాదాపుగా 500 సంస్థానాలను ఏకతాటిపై నిలపి బ్రిటీషు వారి కుట్రను భగ్నం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు చెందుతుందని వారి వలన ఈరోజు దేశం సుభిక్షంగా అందరం ఒకే తల్లి బిడ్డలుగా ఈ దేశంలో కలిసి ఉండగలుగుతున్నామని గుర్తు చేశారు. ఈ 2కె రన్ లో పాఠశాల విద్యార్థులు, యువకులు, యాలాల ఎస్సై విఠల్, ఏ.ఎస్సై. రాంచందర్, పోలీస్ సిబ్బంది యాదగిరి, వినయ్, మెట్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఫర్ సేవా సంస్థ విద్యార్థుల పాలిట వరం

### విద్యాభివృద్ధికి, ఆర్థికంగా తోడ్పాటుకు సహకారం -టివివి, హరివిల్లు ప్రతినిధులు

**వికారాబాద్ జిల్లా, అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)**

యూత్ ఫర్ సేవా సంస్థ అందిస్తున్న సహకారాలు విద్యార్థుల పాలిట వరం అని తెలంగాణ విద్యావంతుల వేదిక, హరివిల్లు ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ యూత్ ఫర్ సేవా సంస్థ అందించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్స్ కోసం అవసరమయ్యే,ఎన్ఎంఎంఎస్ బుక్స్ ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఉచితంగా అందజేశారు. ప్రతి విద్యార్థికి ఈ బుక్స్ అందేలా చూడాలని అందజేశారు.

తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గత 2011 సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ అందిస్తున్నారు. ఎన్ఎంఎంఎస్ ద్వారా ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు స్కాలర్షిప్ కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇది 9వ తరగతి నుండి డిగ్రీ వరకు స్కాలర్షిప్ పొందవచ్చు దీంతో విద్యార్థులకు విద్యాభివృద్ధి ఆర్థికంగా సహాయం వస్తుంది. ఈ క్రమంలో వీటిని అందజేశారు. ఈ మేరకు టివివి, హరివిల్లు ప్రతినిధులు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని





విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే వివిధ పోటీ పరీక్షలలో 8వ తరగతి నుంచి డిగ్రీ స్థాయి వరకు ఎంట్రెన్స్ ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీఉన్నత విద్యాభ్యాసం కోసంస్కాలర్షిప్ అందించడం జరుగుతుందనీ. ఇది ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుందనీ అన్నారు. ఈ స్కాలర్షిప్ పొందాలంటే ఎంట్రన్స్ పరీక్షలకు ఉపయోగపడే ఎన్ఎంఎంఎస్ బుక్స్ ఉచితంగా యూత్ ఫర్ సేవా సంస్థ అందించడం విద్యార్థులకు ఒక ముఖ్య వరమని అన్నారు. ఈ సహాయం తో విద్యాభివృద్ధి, ఆర్థికంగా తోడ్పాటు జరుగుతుందని అన్నారు. ఈ సహాయం అందించేందుకు కృషి చేసిన తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బుక్స్ ను ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆనందం , జడ్.పి.హెచ్.ఎస్ మంబాపూర్ , వీరేశం జడ్.పి.హెచ్.ఎస్ కరణ్ కరణ్ కోర్ట్ గోపాల్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ పెద్ద నందిగామ వెంకట్, జడ్.పి.హెచ్.ఎస్ గట్టిగా ఖుర్దూ మసూవన్ రెడ్డి, తదితరులకు అందించారు. ఈ కార్యక్రమంలో హరివిల్లు ఫౌండర్ మురారి నాథ్, టీవీ జిల్లా కోశాధికారి గోపాల్, మరియు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఏటూరు గ్రామంలో వరద బాధితులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేత నిత్యావసర కిట్ల పంపిణీ

**ఎన్టీఆర్ జిల్లా ఏటూరు అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)** తుఫాను ప్రభావంతో ఏర్పడిన వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏటూరు గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచింది. శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఏటూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత కుటుంబాలు, మత్స్యకారులతో ఆమె ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు పంచదార, వంట నూనె, ఉల్లిపాయలు, బంగాళాదుం పలు, 25 కేజీల బియ్యం సంచులు అందజేయగా, మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం సంచులు పంపిణీ చేశారు. అలాగే పునరా వాస



కేంద్రాలలో నివసిస్తున్న కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ ?1000 చొప్పున, మొత్తం ?17,000 ఆర్థిక సహాయం కూడా ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, “ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుంది. ఎవరూ ఆకలితో ఉండకుండా తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం. ప్రజలు తిరిగి సాధారణ జీవితానికి చేరుకునే వరకు ప్రభుత్వం



అండగా ఉంటుంది,” అని తెలిపారు. అధికారులను ఆమె పునరా వాస కేంద్రాలలో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు,విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామ ప్రజలు మరియుమత్స్యకారులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, మరియు స్థానిక అధికారులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వరద బాధిత మత్స్యకారులకు సహాయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

### -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 31(రిపబ్లిక్ న్యూస్)**తుఫాను ప్రభావంతో నందిగామ పట్టణం 17వ వార్డులో పునరా వాస కేంద్రాలలో ఉన్న మత్స్య కార కుటుంబాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున ఆహార సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, వార్డు కౌన్సిలర్లు, స్థానిక అధికారులు, కూటమి నేతలతో కలిసి 100 మంది వరద బాధితులకు వంట నూనె, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు మరియు 50 కేజీల బియ్యం బ్యాగుతో కూడిన నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు ముందుంటామని తెలిపారు.

## తుఫాను ప్రభావిత కుటుంబా లకు ప్రభుత్వం సాయం

### - నిత్యావసరాలు, నగదు పంపిణీ





**ఎన్టీఆర్ జిల్లా అక్టోబర్31 (రిపబ్లిక్ న్యూస్)** తుఫాను ప్రభావిత కుటుంబా లకు ప్రభుత్వం ప్రకటించిన సాయాన్ని జిల్లా అధికారులు పునరావాస కేంద్రాల్లో అందజే శారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 27 పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 348 కుటుంబాలకు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య నిత్యావ సరాలు మరియు నగదు అందజేశారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ఆర్డీవో చైతన్య మాచవరం పునరావాస కేంద్రంలో ఉన్న కుటుంబాలకు 25 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ చక్కెర, కేజీ పామాయిల్, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు, అలాగే కుటుంబానికి గరిష్ఠంగా ?3,000 నగదు అందజేశారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ విజయవాడ పశ్చిమ మండలం భవానీపురంలోనూ తుఫాను బాధిత కుటుంబాలకు సాయం అందించారు. నందిగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి ఆర్డీవో కె.బాలకృష్ణ మొత్తం 131 మత్స్యకార కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం, మత్స్యకార కుటుంబాలకు అదనంగా 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. చందర్లపాడు మండలం లోని ముప్పాళ్ళ, ఏటూరు గ్రామాల పునరావాస కేంద్రాల్లో ఉన్న 21 కుటుంబాలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, తహసీల్దార్ వి.రామకోటేశ్వర రావు నిత్యావసరాలు, నగదు అందజేశారు. తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని సుమారు 90 తుఫాను ప్రభావిత కుటుంబాలకు ఆర్డీవో కె.మాధురి, తహసీల్దార్లు కలిసి నిత్యావసరాలు, నగదు అందజేశారు.

## పింగళి నరసింహారావు గృహ ప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జగన్మోహన్ రావు హాజరు



**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ అక్టోబర్31 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పింగళి నరసింహా రావు నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ జగన్మోహన్ రావు హాజరై, పార్టీ నాయకుల తో కలిసి పింగళి నరసింహారావు మరియు వారి కుటుంబ సభ్యు లను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## తుఫాను బాధిత రైతులకు న్యాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడిని కోరిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

### - చందర్లపాడు మండలంలో పంట నష్టం పరిశీలన





**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు అక్టోబర్ 31(రిపబ్లిక్ న్యూస్)** ఇటీవలి తుఫాను ప్రభావంతో చందర్లపాడు మండలంలోని చింతలపాడు గ్రామంలో వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతి న్నాయి. ఈ నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేడు గ్రామాన్ని సందర్శించారు. ఆమెతో పాటు లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. పంట పొలాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించిన అనంతరం రైతుల బాధలను విన్న సౌమ్య, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడుతో ఫోన్ ద్వారా మాట్లాడి, తుఫాను బాధిత రైతులకు తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఆమె మాట్లాడుతూ, “ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత. రైతుల కష్టాన్ని ప్రభుత్వం గౌరవంగా తీసుకుంటుంది. నష్టపరిహారం, విత్తనాలు, ఎరువుల సహాయం తక్షణం అందేలా చర్యలు తీసుకుంటాం,” అని హామీ ఇచ్చారు. రైతులు ఆమె చొరవ ను ప్రశంసిస్తూ, తమ సమస్య లను ప్రభుత్వానికి చేరవేసినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన రైతుల్లో ధైర్యాన్ని, నమ్మకాన్ని కలిగించింది.

## తుఫాను ప్రభావిత కుటుంబా లకు నిత్యావసర సరుకుల పంపిణీ

### -నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్)**ప్రభుత్వ విప్ మరియు నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు, ఇటీవల తుఫాను ప్రభావంతో నందిగామ పట్టణం లోని పలు వార్డుల్లో అకాల వర్షాలు, వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు మరియు పట్టణ అధికారులతో కలిసి బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నందు ఆశ్రయం పొందిన కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.మండవ కృష్ణకుమారి మాట్లాడు తూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్కనే ఉంటుందని, విపత్తు సమయంలో ఎవరూ ఇబ్బంది పడకుండా ప్రతి కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమాలు, మురుగు నీరు తొలగింపు పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నేతలు, అధికారులు మరియు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నిధులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్31 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగంటి కామేశ్వరరావు ఆధ్వర్యంలో భారత మాజీ గృహశాఖా మంత్రి, ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 520 సంస్థా నాలుగా విడిపోయిన భారత దేశాన్ని ఏకీకృతం చేసి, సంపూర్ణ స్వతంత్ర భారతదేశంగా రూపుదిద్దిన ఘనత సర్దార్ వల్లభభాయ్ పటేల్‌దేనని గుర్తు చేశారు. హైదరాబాద్, జునాగడ్ వంటి సంస్థానాలను భారతదేశం లో కలిపి జాతీయ ఐక్యతకు మార్గదర్శకుడైన పటేల్ సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పోరుగంటి నరసింహారావు, బండార్ కేదార్నాథ్ శర్మ, తొర్లికొండ సీతారామయ్య, పులిపాటి లక్ష్మణరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, షేక్ సైదా, ఊటుకూరు వెంకట సత్యనారాయణ గుప్తా, తుటారి వెంకటకృష్ణ, ఎర్రగొర్ల లక్ష్మణ్, బోనం రామిరెడ్డి, పింజార కుమారి, రామాచారి, శివనరసింహారావు, ముచ్చింతాల శ్రీనివాసరావు, కేతేపల్లి ప్రసాద్, మాలెపు శ్రీనివాసరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల పరిశీలన





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్31 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుఫాను ప్రభావంతో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి, బలుసుపాడు గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి, ప్రత్తి, మిర్చి పంటలు విస్తారంగా దెబ్బతిన్న నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు, వ్యవసాయ అధికారులు కలిసి ఈ ప్రాంతాల ను ప్రత్యక్షంగా సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం ప్రభుత్వం నుండి మంజూరు అయ్యేలా కృషి చేస్తాను. రైతులకు న్యాయం జరిగేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటాం,” అని తెలిపారు.అలాగే ఆయన మాట్లాడుతూ, “తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి నాయకుడిగా ప్రతి రైతు నష్టాన్ని పరిహరించే దిశగా కృషి చేస్తున్నారు,” అని అన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో యానాల గోపీచంద్, కానూరి కిషోర్, రైతు నాయకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు అండగా

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ - నిత్యావసర సరుకులు పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్31 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అండగా నిలిచారు. జగ్గయ్యపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో, తుఫాన్ కారణంగా రెండు రోజులుగా పనులు లేక కష్టాలు పడుతున్న పేదలు మరియు బాధితులకు కూటమి ప్రభుత్వం తరపున అందించిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కట్ట వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, యానాల గోపీచంద్, మైనేని రాధాకృష్ణ, కానూరి కిషోర్, సామినేని మనోహర్, కనపర్తి సత్యనారాయణ ప్రసాద్, గింజుపల్లి కృష్ణ తదితర ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.



## వల్లపుదాస్ రాజశేఖర్ కుటుంబానికి 5 లక్షల సభ్యత్వ బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 31:(రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు దేశం పార్టీ కార్యాకర్తల పట్ల ఆప్యాయత, అండగా నిలిచే సంకల్పానికి నిదర్శనంగా పార్టీ చేపట్టిన సభ్యత్వ బీమా పథకం ద్వారా మరొక కుటుంబా నికి ఆర్థిక సాయం అందింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందిన వల్లపుదాస్ రాజశేఖర్ కుటుంబానికి, ఆయన సతీమణి ఈదర సంధ్య కు రూ.5 లక్షల సభ్యత్వ బీమా చెక్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, ఎన్డీఏ కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



మాట్లాడుతూ “తెలుగు దేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలిచే పార్టీ. వల్లపుదాస్ రాజశేఖర్ తీసుకున్న ?100 సభ్యత్వం ఈరోజు వారి కుటుంబానికి ?5 లక్షల బీమా సాయంగా మారడం పార్టీ కార్యకర్తల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. కార్యకర్త ఒక్క రూపాయి కూడా వృథా కాదని, పార్టీ



ఎల్లప్పుడూ వారి కుటుంబాల పట్ల కృతజ్ఞతతో ఉంటుందని” అన్నారు. వల్లపుదాస్ రాజశేఖర్ కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## చిత్తూరు మేయర్ దంపతుల హత్య

# దోసులకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు

**చిత్తూరు,అక్టోబర్ 31(రిపబ్లిక్ న్యూస్ )**

చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఐదుగురు దోషులకు ఉరిశిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెలువరించింది. సుమారు పదేళ్ల క్రితం 2015 నవంబరు 17న అప్పటి చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య జరిగింది. నగర పాలక సంస్థ కార్యాలయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కేసులో ఐదుగురు నిందితుల ప్రమేయం ఉందని చిత్తూరులోని ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ మేరకు న్యాయస్థానంశుక్రవారం వారికి ఉరిశిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో తొలుత 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. కాసరం రమేష్(ఏ22) తనకు కేసుతో సంబంధం లేదని పిటిషన్ దాఖలు చేయగా అతడి పేరును తప్పిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఎస్.శ్రీనివాసాచారి(ఏ21) కేసు విచారణ సాగుతుండగానే మృతిచెందారు. దాంతో 21 మంది నిందితులుగా ఉన్నారు. ఇందులో మేయర్ భర్త మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ(ఏ1), గోవింద స్వామి శ్రీనివాసయ్య వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్(ఏ2),



జయప్రకాష్‌రెడ్డి అలియాస్ జయారెడ్డి(ఏ3), మంజునాథ్ అలియాస్ మంజు(ఏ4), మునిరత్నం వెంకటేష్(ఏ5)లు దోషులుగా తేలారు. దీంతో వారికి ఉరిశిక్ష విధించింది. దోషుల్లో ఏ1గా ఉన్న చింటూ రూ.70లక్షల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. కఠారి అనురాధ, మోహన్ వారసులకు రూ.50లక్షలు, గాయపడిన వేలూరి సతీష్ కుమార్ నాయుడికి రూ.20లక్షలు చెల్లించాలని స్పష్టం చేసింది. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న కఠారి మోహన్‌కు చింటూ మేనల్లుడు. వారి మధ్య వ్యక్తిగత, ఆర్థిక, రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో మేయర్‌గా ఉన్న అనురాధ, మేనమామ మోహన్‌ను అడ్డు తొలగించుకోవాలని చింటూ నిర్ణయించుకున్నాడు. 2015 నవంబరు 17న చింటూ, మరో నలుగురు బురఖాలు ధరించి తుపాకులు, కత్తులతో చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోకి ప్రవేశించారు. కఠారి అనురాధపై చింటూ, మరికొందరు తుపాకులతో కాల్పులు జరపగా ఆమె అక్కడే నేలకొరిగారు. పక్క గదిలో ఉన్న కఠారి మోహన్‌ను కత్తులతో నరికారు. కొన ఊపిరితో ఉన్న మోహన్ వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు మరణించారు. మేయర్ దంపతులను చంపే క్రమంలో అక్కడే ఉన్న వేలూరి సతీష్ కుమార్ నాయుడినీ చంపేందుకు మంజునాథ్(ఏ4) యత్నించడంతో అప్పట్లో హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు. ఇందులోనూ నేరం రుజువైంది. హంతకులకు ఆయుధాలు సమకూర్చడం, ఆశ్రయం ఇవ్వడం, ధనసాయం చేశారని మిగిలిన 16 మందిపై పోలీసులు అభియోగం మోపగా విచారణలో రుజువు కాలేదు. దీంతో వారిని నిర్దోషులుగా పేర్కొన్నారు. పదేళ్లకు తీర్పు వచ్చిన ఈ కేసులో ఏకంగా 352 వాయిదాలు పడ్డాయి. 130 మంది సాక్షులను విచారించారు. ఏ3, ఏ4గా ఉన్న జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్.. అరెస్టు అయినప్పటి నుంచి జైలులోనే ఉన్నారు. ఉరిశిక్ష ఖరారైన నేపథ్యంలో దోషులకు వైద్య పరీక్షలు నిర్వహించి కడప జైలుకు తరలించనున్నారు.

## ఏపీలో పనిచేస్తున్న 58 మంది


# తెలంగాణ ఉద్యోగుల బదిలీ

**అక్టోబర్ 31(రిపబ్లిక్ న్యూస్ )**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో పనిచేస్తున్న 58 మంది తెలంగాణ ఉద్యోగులను వారి సొంత రాష్ట్రానికి పంపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ కానున్న వారిలో క్లాస్ 3, క్లాస్ 4 స్థాయి ఉద్యోగులు ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం విధించిన కొన్ని షరతులకు అంగీకరిస్తూ ఏపీ సర్కార్ ఈ బదిలీ ప్రక్రియకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన సమయంలో ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియలో భాగంగా పలువురు తెలంగాణ ప్రాంత ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. అయితే, వీరిలో 58 మంది ఉద్యోగులు తెలంగాణనే తమ ఆప్షన్‌గా ఎంచుకున్నారు. వీరిలో కొందరు సరైన అవగాహన లేకపోవడం వల్ల, మరికొందరు కారుణ్య నియామకాల కింద తెలంగాణకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ, వివిధ కారణాల వల్ల వీరు ఏపీలోనే ఉండిపోవాల్సి వచ్చింది.తమను కూడా సొంత రాష్ట్రానికి పంపించాలని వీరంతా చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం, తెలంగాణ సర్కార్‌తో సంప్రదింపులు జరిపింది. తెలంగాణ ప్రభుత్వం విధించిన కొన్ని నిబంధనలు, షరతులకు అంగీకారం తెలిపి, ఈ 58 మంది ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, గతంలోనూ రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన 698 మంది తెలంగాణ ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సొంత రాష్ట్రానికి పంపిన విషయం తెలిసిందే. తాజా ఉత్తర్వులతో మిగిలిపోయిన 58 మంది ఉద్యోగులు కూడా త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ సర్వీసులో చేరనున్నారు.

# కృష్ణానదిలో పెరుగుతున్న వరద ప్రవాహం

## ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



విజయవాడ,**అక్టోబర్ 31 (రిపబ్లిక్ న్యూస్ )**కృష్ణానదిలో వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుతం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెండూ సమానంగా ఉండి భారీ నీటి ప్రవాహం కొనసాగుతోంది. తాజా వివరాల ప్రకారం, బ్యారేజ్ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెండూ 5,38,867 లక్షల క్యూసెక్కులుగా నమోదయ్యాయి. పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, కృష్ణా నదిలో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు. లోతట్టు ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, నంద్యాల జిల్లాల్లో రోడ్డు రవాణా అంతరాయాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు వరద ప్రభావిత మండలాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, వచ్చే 24 గంటల్లో కూడా కృష్ణా పరివాహక ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద పరిస్థితి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజలు అధికారుల సూచనలు పాటించి, అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ విభాగం విజ్ఞప్తి చేసింది.

## జీఎస్టీ ఎఫెక్ట్.. ఆరోగ్య బీమా వైపు

# పరుగులు పెడుతున్న జనం

**అమరావతి,అక్టోబర్ 31(రిపబ్లిక్ న్యూస్ )**

ఆరోగ్య బీమా పథకాలపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీని తొలగించడంతో ప్రజల్లో హెల్త్ ఇన్సూరెన్స్ పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది. ఫలితంగా, కొత్తగా ఆరోగ్య బీమా పాలసీలు తీసుకునే వారి సంఖ్య ఏకంగా 38 శాతం మేర వృద్ధి చెందినట్లు ప్రముఖ ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ సంస్థ పాలసీ బజార్ తన నివేదికలో వెల్లడించింది. జీఎస్టీ ఎత్తివేత సామాన్యులకు ఊరటనివ్వడమే కాకుండా, బీమా ప్రాముఖ్యతను కూడా పెంచిందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.నివేదిక ప్రకారం, పాలసీలు తీసుకునే వారి సంఖ్య పెరగడంతో పాటు, వారు ఎంచుకునే బీమా కవరేజీ మొత్తం కూడా భారీగా పెరిగింది. గతంలో సగటున రూ.13 లక్షల కవరేజీతో పాలసీలు తీసుకునేవారు, ఇప్పుడు దానిని రూ.18 లక్షలకు పెంచుకున్నారు. కొత్తగా బీమా తీసుకుంటున్న వారిలో దాదాపు 45 శాతం మంది రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల మధ్య కవరేజీ ఉన్న పాలసీలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మరో 24 శాతం మంది రూ.10-15 లక్షల కవరేజీని, 18 శాతం మంది రూ.10 లక్షల లోపు కవరేజీని ఎంచుకుంటున్నారు. ఇప్పటికే ఆరోగ్య బీమా కలిగిన వారు కూడా జీఎస్టీ




తొలగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. తమ పాత పాలసీలకు అదనపు సదుపాయాలను జోడించుకుంటూ కవరేజీని పెంచుకుంటున్నారు. ముఖ్యంగా, 61 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో అధిక కవరేజీ ఉన్న పాలసీలపై ఆసక్తి 11.5 శాతం పెరిగింది.కేవలం నగరాల్లోనే కాకుండా, చిన్న పట్టణాల్లోనూ ఆరోగ్య బీమాపై అవగాహన, ఆసక్తి పెరుగుతున్నాయని పాలసీ బజార్ నివేదిక తెలిపింది. అక్కడ కూడా ప్రజలు అధిక మొత్తంలో కవరేజీ ఉన్న పాలసీలను తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. మొత్తంగా, దేశవ్యాప్తంగా ఆరోగ్య బీమాకు ఆదరణ పెరగడానికి కేంద్రం తీసుకున్న జీఎస్టీ మినహాయింపు నిర్ణయమే ప్రధాన కారణమని నివేదిక తేల్చిచెప్పింది.

## ఘనంగా ఏఐటియుసి 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్ )**

మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు మరియు ఆటో డ్రైవర్ల సమక్షంలో జండా ఎగురవేసిన సిపిఐ పార్టీ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప మరియు ఏఐటీయూసీ మదనపల్లె నియోజకవర్గం కార్యదర్శి షేక్ ముబారక్.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కేంద్ర కార్మిక సంస్థ ఏఐటీయూసి,పేద బడుగు బలహీన వర్గాల కార్మికుల కోసం కార్మికుల శ్రమ దోపిడీనీ నిర్మూలించడం కోసం ఏర్పడినదే ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అని కొనియాడారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమలప్ప మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ మస్తాన్ చలపతి నాయుడు సహాయ కార్యదర్శి దేవేంద్ర మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును వ్యతిరేకించారు. ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సాధించుకున్న 33 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా చేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఈ ప్రయత్నాలను వెంటనే ఆపుకోకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించి ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి తిరిగి 10 విధానాన్ని తీసుకురావడానికి ఏఐటీయూసీగా ఖండిస్తున్నామని వెంటనే ఇదివరకు లాగానే ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కార్మికులకు ఆటో డ్రైవర్లకు ఏఐటీయూసీకి అనుబంధంగా ఉన్న ఇతర ప్రజా సంఘాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాధా మల్లికార్జున,చంద్ర, వెంకటరమణ పి నరసింహులు ఓ నరసింహులు ఉమారాణి, వంశీ,సతీష్ మరియు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు గంగులప్ప ఎస్ మస్తాన్ మొహబ్బషా శేఖర ఇతరులు పాల్గొన్నారు..

## పేద ప్రజలపై వివక్ష, చిన్నచూపు


# చూస్తున్న కూటమి ప్రభుత్వం...

### పిపిపి విధానం పేదలకు, సామాన్యులకు విలువైన వైద్యం సేవలు దూరం....

### మదనపల్లె వైసిపి ఇన్ ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ విమర్శలు....

**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్)అక్టోబర్ 31**

మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం ఉలపాడు,చొక్కవాండ్లపల్లి, మూగవాడి,కెసి.పల్లిలో కోటి సంతకాల రచ్చబండ....పోలవరం, అమరావతి మీద ఉన్న దృష్టి పేద ప్రజలపై సిఎం చంద్రబాబునాయుడుకు లేదని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం ఉలపాడు, చొక్కవాండ్లపల్లి, మూగవాడి, కెసి. పల్లిలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పిపిపి విధానంలో జరిగే నష్టాన్ని వివరించారు. పేదలకు వైద్యం అందక పోవడం తోపాటు పేద విద్యార్థులకు వైద్య విద్యం దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పిపిపి విధానానికి వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ సంతకం చేసి తమ వ్యతిరేకత వెల్లిబుచ్చాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారని వివరించారు. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్ల అవుతారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టుపట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని,ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో పెట్టిన కారణంగా సేవలు చాలా మందికి అందడం లేదని



ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పిపిపి విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని,మీ పిల్లలు డాక్టర్లు కావాలంటే కోటి సంతకాల ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ముడుపుల కోసమే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. 17 మెడికల్ కళాశాలలు రాష్ట్రానికి తేవడమన్నది ఒక చరిత్ర అని, అది జగన్మోహన్ రెడ్డి సృష్టించాడన్నారు.అవి పూర్తయితే ఎక్కడ జగన్మోహన్ రెడ్డి కి పేరుప్రతిష్ఠలు వస్తాయో అన్న కుతంత్రంతోనే మెడికల్ కళాశాలలను పీపీపీ అంటూ ప్రైవేటు పరం చేసేస్తున్నారన్నారు. సంపద సృష్టి అంటే వేలల్లో ఖర్చుపెట్టి చదివే విద్యార్థులు లక్షల్లో ఖర్చుపెట్టి చదివేలా చెయ్యడమేనా అని ప్రశ్నించారు.పేదలకు ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలు,ప్రభుత్వ వైద్యశాలల కోసం వైసిపి చేస్తున్న పోరాటంలో ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి,సిహెచ్.రామచంద్రారెడ్డి,జయరామిరెడ్డి,కృష్ణారెడ్డి , బ , ా స ౕ ౖ ం ౕ గౌడ్,వెంకట్రమణారెడ్డి,గెవెన్న,ఈశ్వర్రెడ్డి,కృష్ణప్ప,సిరాజ్,మస్తాన్, సర్దార్,రెడ్డి వీరయ్య గౌడ్,వేణుగోపాల్ రెడ్డి,రమణ,శ్రీనివాసులు రెడ్డి,బుడ్డారెడ్డి, సుబ్బారెడ్డి,బాలాజీ, రెడెప్ప నాయుడు,మయూరి రఘునాథ రెడ్డి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.